# నేడు తాడిచెర్లలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



మల్హార్ రావు, ఆగస్టు 1, ప్రభాతవార్త : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. తాడిచర్ల గ్రామంలో 50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని మరియు 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని, 15 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 2, ఆగస్టు 2025 16 పేజీలు




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

2వ పేజీలో

# కష్టాలపై కనికరం లేదా...?

*ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కి చీమకుట్టినట్టు కూడా లేదా...?*

*గ్యానం వాసు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.*

*ధ్వంసమైన రోడ్ల పునర్నిర్మాణం పై పట్టింపేది...*

*ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు.. ఆగస్టు 6న జరిగే వెంకటాపురం మండల బంద్‌ను జయప్రదం చేయండి... వెంకటాపురం చర్ల రోడ్డుకి 100 కోట్లు నిధులు వెచ్చించాలని డిమాండ్...*

మన్యంలో చెరువులను తలపిస్తున్న రోడ్లతో వాజేడు వెంకటాపురం మండలాల ప్రజలు, అంతర్ రాష్ట్రాల నుండి ప్రయాణిస్తున్న ప్రయాణికులు పడుతున్న కష్టాలు, మన్యం రోడ్ల సిత్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం సంచలనమే... ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతున్న ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదనీ సిపిఎం పార్టీ ప్రశ్నిస్తుంది. వాజేడు,వెంకటాపురం, చర్ల ప్రాంతంలో దుర్భర పరిస్థితుల్లో ఉన్న ప్రధాన రహదారుల తీరుపై ఈ క్రమంలో వెంకటాపురం మండల కేంద్రంగా సిపిఎం పార్టీ ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమైంది.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త

# తల్లిపాలు అమృతం



మహబూబాబాద్ ప్రతినిధి ప్రభాతవార్త : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం. తల్లిపాలు అమృతంతో సమానం. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవి. అమ్మ పాలు అమృతంతో సమానమని పెద్దలు అంటారు. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు తాగడం ఎంతగానో అవసరం. అమ్మ పాలు శిశువులకు సంజీవని లాంటివి. జన్మనిచ్చిన గంటలోపు శిశువులకు తల్లిపాలు తాగిస్తారు. ఆ తర్వాత ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు తాపిస్తారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియ జేసేందుకు గాను శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో తల్లిపాల వారోత్సవా లను ప్రారంభించారు.

2వ పేజీలో...

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం .. మొదటిరోజు గృహ సందర్శన కార్యక్రమం నిర్వహణ

ఈనెల 7న ముగియనున్న వారోత్సవాలు

# సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి



16వ పేజీలో...

రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

# తల్లిపాలు అమృతం

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

మొదటిరోజు గృహ సందర్శన కార్యక్రమం నిర్వహణ

ఈనెల 7న ముగియనున్న వారోత్సవాలు

మహబూబాబాద్ ప్రతినిధి ప్రభాతవార్త : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం. తల్లిపాలు అమృతంతో సమానం. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవి. అమ్మ పాలు అమృతంతో సమానమని పెద్దలు అంటారు. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు తాగడం ఎంతగానో అవసరం. అమ్మ పాలు శిశువులకు సంజీవని లాంటివి. జన్మనిచ్చిన గంటలోపు శిశువులకు తల్లిపాలు తాగిస్తారు. ఆ తర్వాత ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు తాపిస్తారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు గాను శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఈనెల 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపడతారు. శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఆశాలకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గృహ సందర్శన చేశారు. గర్భిణీలు రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణ ఆరోగ్య సలహాలను ఇచ్చారు. జిల్లాలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించి అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. తల్లిపాల వారోత్సవాల లో భాగంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కుటుంబ సభ్యులకు అవగాహన, ప్రసూతి ఆసుపత్రుల సందర్శన గంటలోపు తల్లిపాలను ప్రారంభించేలా ప్రోత్సహిస్తారు. పోస్టర్ల ప్రదర్శన వ్యక్తిగత గౌరవం పై అవగాహన కల్పిస్తారు. ఆగస్టు 4న అన్నప్రాసన, ఆహారము రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడంపై అవగాహన కల్పిస్తారు. 5న 6 నుంచి 24 నెలల పిల్లల తల్లులకు తల్లిపాల పద్ధతులు పోషణ లోపాలున్న పిల్లలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగు నిర్వహిస్తారు. 7 న స్వయం సహాయక సంఘాల బృందాల మహిళలతో సమావేశాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపట్టి వారోత్సవాలలో తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. తల్లిపాలు సేవించడంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. పోషకాలు ఉంటాయి. శిశువుకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి. కామెర్ల వ్యాధి నుంచి రక్షి స్తాయి. పిల్లల జీర్ణాశయాన్ని శుభ్రపరుస్తాయి. తల్లి రొమ్ములో మిలియన్ల సంఖ్యలో పాల ఉత్పత్తి గ్రంధులు ఉంటాయి. బిడ్డ ఎంత ఎక్కువగా పాలు తాగగలిగితే అన్ని ఉత్పత్తి అవుతాయి. శిశు మరణాలు తగ్గుతాయి. ఔషధాలు సీసాలు పాలపీకలు వంటివి కొనే అవసరం లేకుండా కుటుంబంపై ఆర్థిక భారం తగ్గుతుంది. పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుంది. వారోత్సవాలు ప్రారంభం రోజున సర్పే, మెప్మా సిబ్బందితో అంగన్వాడీ ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తల్లిపాలు బిడ్డలకు అందించాల్సిన ఆవశ్యకత గర్భిణీలు పాటించాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారము తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. తల్లిపాలలో మాంసకృత్తులు, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. బిడ్డ జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల పాటు రోజు ఎనిమిది నుంచి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలని వారు తెలియజేశారు. తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని కూడా అందించాలన్నారు. గర్భిణీలు కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషక విలువలు ఉన్న పాలు చేపలు గుడ్లు తాజా కూరగాయలు పండ్లు మొలకెత్తిన విత్తనాలు తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ర్యాలీలు కూడా చేపట్టి ప్రజలను చైతన్య పరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. రానున్న ఆరు రోజులపాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి బిడ్డల ఎదుగుదలకు తోడ్పడేలా చర్యలు తీసుకోనున్నారు.

# కష్టాలపై కనికరం లేదా...?

ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కి చీమకుట్టినట్టు కూడా లేదా...?

గ్యానం.వాసు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.

ధ్వంసమైన రోడ్ల పునర్నిర్మాణం పై పట్టింపేది...

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు

ఆగస్టు 6న జరిగే వెంకటాపురం మండల బంద్‌ను జయప్రదం చేయండి.

వెంకటాపురం చర్ల రోడ్డుకి 100 కోట్లు నిధులు వెచ్చించాలని డిమాండ్...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త




మన్యంలో చెరువులను తలపిస్తున్న రోడ్లతో వాజేడు వెంకటాపురం మండలా ల ప్రజలు, అంతర్ రాష్ట్రాల నుండి ప్రయాణిస్తున్న ప్రయాణికులు పడుతున్న కష్టాలు, మన్యం రోడ్ల సిత్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం సంచలనమే...ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతున్న ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే కి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదనీ సిపిఎం పార్టీ ప్రశ్నిస్తుంది. వాజేడు,వెంకటాపురం, చర్ల ప్రాంతంలో దుర్భర పరిస్థితుల్లో ఉన్న ప్రధాన రహదారుల తీరుపై ఈ క్రమంలో వెంకటాపురం మండల కేంద్రంగా సిపిఎం పార్టీ ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమైంది.



ధ్వంసమైన రోడ్ల పునర్నిర్మాణం పై పట్టింపేది...
గ్యానం.వాసు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.

వెంకటాపురం చర్ల రోడ్డును 100 కోట్లతో నిర్మించాలని, ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమవుతున్న సిపిఎం కి మద్దతు ఇవ్వడంలో ఆ పార్టీ నేతలు ప్రజలను కోరారు. ఆగస్టు2న నిరసన కార్యక్రమాలు,ఆగస్టు 4న రాస్తారోకో జయప్రదం చేయాలని కోరారు. వెంకటాపురం మండలం నుండి యాకన్నగూడెం వరకు పాడైన రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి, రోడ్డు పునర్నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6 తేదీన నిర్వహించ తలపెట్టిన వెంకటాపురం మండల బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నడుస్తున్న ఇసుక ర్యాంపులకు ప్రతినిత్యం వస్తున్న అనేక ఇసుక లారీల వల్ల వెంకటాపురం నుండి యాకన్నగూడెం వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, ప్రజల అవసరాలకు వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారిందని, నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో అమాయక ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్ష నాయకులు ఇసుక కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి, కోట్ల రూపాయలు లాభాల కోసం ప్రజల ప్రాణాలను బలికుంటున్నారని విమర్శించారు. మండల ప్రజలు అనేక ఏళ్లగా పోరాడి సాధించుకున్న రహదారి సౌకర్యాన్ని వీళ్ళు సర్వనాశనం చేస్తున్నారని ఈ విధ్వంసాన్ని అడ్డుకోవలసిన ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి రహదారుల ధ్వంసం కావడానికి ప్రధాన కారణమైందని ఆరోపించారు గడిచిన రెండు నెలలుగా ఆర్టీసీ బస్సులు మండలంలో నడవడం లేదని, ఈ క్రమంలో పార్టీ ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం కానీ ఆర్టీసీ అధికారులు గాని పట్టించుకున్న దాఖలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై ఆందోళన చేసినప్పుడల్లా, గోతులు పూడ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తుకు ముందుగా 11 కోట్లు కేటాయించి సంవత్సరం గడిచాక ఇదే రోడ్లకు కేవలం 11 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు 23 కోట్ల రూపాయలు కేటాయించి ఆ పార్టీకి చెందిన వ్యక్తికే కాంట్రాక్టు కట్టబెట్టిందని ఆరోపించారు. 23 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులు జేబులు నింపుకోవడానికి పనికొచ్చాయి తప్ప రోడ్ల నిర్మాణం క్రమమైన పద్ధతిలో జరగలేదని ఆరోపించారు. గత పాలకులకంటే మేమేమి తక్కువా అన్నట్లుగా ఇప్పుడున్న కాంగ్రెస్, ప్రజా ప్రతినిధులు అదే దోపిడీ దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. యాకన్నగూడెం వద్దనున్న రాళ్ల వాగు బ్రిడ్జి కూలిపోయి భద్రాచలం నుండి వెంకటాపురానికి రాకపోకలు నిలిచి నెలలు గడుస్తున్న ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీలకు చీమకుట్టినట్లుగా లేదని విమర్శించారు. రహదారుల పునర్ నిర్మాణం కోసం, ప్రజల ప్రాణాలు కాపాడటం కోసం సిపిఎం పార్టీ తలపెట్టిన ఉద్యమాలకు పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంకా.రాములు, కుమ్మరి.శీను, కట్ల.నరసింహాచారి, మండల కమిటీ సభ్యులు చిట్టెం.ఆదినారాయణ, గొంది.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ, అటవీ భూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ


ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రెవెన్యూ, అటవీభూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యా లయంలో కాటారం, మల్హర్, మహాముత్తారాం, మహాదేవపూర్ మండ లాలలో నెలకొన్నరెవెన్యూ, అటవీ శాఖల భూ సమస్యలపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ, రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం వల్ల భూముల వివా దాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు ఇరువురు శాఖల అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలానికి చెందిన వివాదాస్పద భూముల వివరాలను సమగ్రంగా విశ్లేషించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే స్థలాన్ని సందర్శించి భౌగోళిక పరంగా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఫ్డిఓ సందీప్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మాడవీధుల పురోగతిని పరిశీలించిన తెలంగాణా రాష్ట్ర దేవాదాయ స్థపతి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లీనాయగం, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) అధికారుల అభ్యర్థన మేరకు వరంగల్ నగరానికి విచ్చేసి శ్రీ భద్రకాళీ దేవాలయ మాడవీధుల ప్రగతిని పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తపరిచారు. అనతి కాలంలోనే ఇంత వైభవంగా మాడవీధుల పనిని శరవేగంగా పూర్తిచేస్తున్నందుకు కుడా అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి దక్షిణం వైపు మాడవీధుల నిర్మాణానికి కుడా అధికారులకు కొన్ని సూచనలు చేశారు. కుడా అధికారులు వాటిని ఆమోదించి ఆలయ కార్యనిర్వాహణాధికారి ద్వారా కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆమోదానికి వెంటనే పంపిస్తామని తెలియజేశారు. స్థపతి వెంట భద్రకాళి శేషు, ఆలయ సూపరింటెండెంట్ అద్దంకి విజయకుమార్, కుడా పి.ఓ అజిత్ రెడ్డి, ఈ.ఈ భీంరావు, డి.ఈ.ఈ. రఘుబాబు, ఏ.ఈ.ఈ. వరుణ్, కాంట్రాక్టరు శ్రీధర్ రావు తదితరులున్నారు. శుక్రవారం ఉదయం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అమ్మవారి దర్శనం అనంతరం మాడవీధుల పనులను పరిశీలించారు. వీరివెంట కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి ్మ సురేందర్, ధర్మకర్తలు శ్రవణ్ కుమార్ రెడ్డి, సుగుణ, మయూరి, స్రవంతి, పూర్ణచందర్, సతీష్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు. శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా దేవాలయానికి భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు.



## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

చెన్నారావుపేట,ఆగస్టు 1, ప్రభాతవార్త




చెన్నారావుపేట మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి సమక్షంలో కార్మికులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆటో కార్మికుల సంక్షేమానికి సహకరించాలన్నారు. ఎంతో మంది కార్మిక కుటుంబాలు వీటిపైనే ఆధారపడి ఉన్నారన్నారు. అలాంటివారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు బండారి సత్యం, ఎండి.పాషా, అంద్ర చిన్నయ్య, అధ్యక్షులు సిద్ద ఉపేందర్, ఉపాధ్యక్షులు జంపాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి అనిల్, క్యాషియర్ ఉప్పుల రాజు, జాయింట్ సెక్రటరి కరెడ్ల శివ, కమిటీ సభ్యులు ననుమాస గవస్కర్, తాళ్లపెల్లి రమేష్, వనపర్తి అనిల్, చిన్నపల్లి శ్రీధర్, వజ్జంతి రంజిత్ పాల్గొన్నారు.

## దాత సహకారంతో కాలనీవాసుల సంతోషం

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామానికి చెందిన దాత బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చేసిన సహకారంతో గ్రామ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కృష్ణచైతన్య కాలనీలోని ఆర్అండ్బి రోడ్డు నుండి పోచమ్మ గుడి వరకు కాలనీ వాసుల సౌకర్యార్థం రోడ్డుకు ఇరువైపుల ఐరన్ పోల్స్, విద్యుత్ వైర్, ట్యూబ్లైట్లను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు బర్ద దేవదాసు, కన్నం ప్రభాకర్, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావులు మాట్లాడుతూ గతంలో సైతం కృష్ణచైతన్య కాలనికి ఎంతో చేయూతనందించాడన్నారు. గుడివద్దకు వెళ్లాలంటే ఇబ్బందులు పడే పరిస్థితుల్లో స్పందించిన దాత ముందుకు రావడం అభినందనీయమన్నారు. అలాగే దాతలు కాలనీ అభివృద్ధి కోసం మరికొంత మందికి ముందుకు రావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్కుమార్, స్థానికులు బొమ్మకంటి రాజు, ఆకులపల్లి ఉప్పలయ్య, సాదు రాజు, అనిల్, రాజేష్, నవీన్, విజయ్ పాల్గొన్నారు.

## జల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోకి డబ్బులు జమవుతున్న నేపథ్యంలో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దారావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కావడంతో సంతోషం వెల్లివిరిస్తుందన్నారు. నిర్మాణాలు చక చక జరుగుతుండగా ఖాతాల్లోకి సైతం డబ్బులు పడుతున్నాయన్నారు. అలాగే రానున్న రోజుల్లో అర్హులైన వారందరికి లబ్ధి జరిగేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మాలు జరుపుల బిక్షం, గందం బాలరాజు, జరుపుల ప్రవీణ్, మంద శంకర్, బిట్ల శ్రీను, పింగిలి రజినీకర్రెడ్డి, బోడ కిషన్, బోడ విజేందర్, గాదె కర్ణాకర్, బాలు, స్వామి, వంగపండ్ల రాజు, పిల్లల వీరన్న, విజేందర్, మహ్మద్ అసీఫ్, ఇండ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రేపటి నుండి ఉపాధిహామి గ్రామ సభలు

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలో రేపటి నుండి ఉపాధిహామి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శ్రీవాణి తెలిపారు. ఈ నెల 3న లింగగిరి, సూర్యపేటతండా, 4న ఉప్పరపల్లి, శంకరంతండా, కోనాపురం, అమృతండా, పుల్లయ్యబోడుతండా, గొల్లబామతండా, కాల్నాయక్తండా, గొల్లపల్లి, అలాగే 6న కందిగడ్డతండా, తిమ్మరాయినిపహాడ్, 7న ఎల్లాయిగూడెం పత్తినాయక్తండా, ఖాదర్పేట, బాపునగర్, 8న జల్లి, లింగాపురం, పాపయ్యపేట, అక్కల్చెడ, పదహారుచింతల్తండా, జీడిగడ్డతండా, 10న అమీనాబాద్, తోపనగడ్డతండా, బోడమాణిక్యతండా, 11న బోజర్వు, చెన్నారావుపేట, ధర్మాతండా, చెరువుకొమ్ముతండా, జోజిపేటలో గ్రామ సభలు ఉంటాయన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఉపాధిపనులపై సభలు ఉంటాయన్నారు.

## ఆటో కార్మికులకు అండగా ఉంటా

**-టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్రెడ్డి**

నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త




ఆటో కార్మికులకు అండగా ఉంటానని టీపీసీసీ సభ్యులు నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నవత ఆటో యూనియన్ ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నెక్కొండ ఆటో కార్మికులకు వారి సొంత డబ్బులతో ఇన్సూరెన్స్ చేపిస్తా అని హామీ ఇచ్చారు. ఆటో కార్మికులకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి వి రాజ్ కుమార్, నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్, ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, శ్రీరంగం శ్రీనివాస్ ఊళ్లేరావు ప్రభాకర్, ఇదునూరి రాంచంద్రం, పెండ్యాల రాజు, ఒగ్గుల ప్రభాకర్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న ఇసుక లారీ పట్టివేత

**పలువురిపై కేసు నమోదు**

కాటారం, ఆగస్టు 1, ప్రభాతవార్త

కాటారం మండలంలో డంపు చేసి ఉన్న ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న ఓ లారీని, ఓ జెసిబిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. పెట్రోలింగ్ లో భాగంగా పోలీస్ సిబ్బంది రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగా అర్ధరాత్రి కొత్తపల్లి గ్రామానికి వెళ్లేసరికి అక్కడ ఓ ఇద్దరు వ్యక్తులు జెసిబి సహాయంతో లారీలో ఇసుకను లోడ్ చేస్తు అనుమానంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని పర్మిట్ చూపించాలని అడగగా ఎలాంటి పర్మిట్ లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అవసరాలకు ఉపయోగించే ఇసుకను పర్మిట్ లేకుండా స్వలాభాలకు కమర్షియల్ గా వేరే పట్టణాలకు తరలించుట చట్టరీత్యా నేరం అన్నారు. అట్టి నిబంధనల మేరకు లారీ డ్రైవర్, ఓనర్, జెసిబి డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కాటారం, ఆగస్టు 1, ప్రభాతవార్త

కాటారం మండలం విలాసాగర్ మానేరు నుంచి భూపాలపల్లి మండల కేంద్రానికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను కమలాపూర్ క్రాస్ రోడ్ వద్ద పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. కొందరు వ్యక్తులు ఎలాంటి పర్మిట్ లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారంతో పోలీసు సిబ్బంది కమలాపూర్ క్రాస్ వద్ద మాటు వేసి మేడిపల్లి వైపు నుంచి భూపాలపల్లికి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పర్మిట్ చూపించమని అడగగా, దీనితో పర్మిట్ లేకపోవడంతో ట్రాక్టర్ డ్రైవర్ పల్లపు నాగర్జున పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.




## ఇద్దరిపై కేసు నమోదు..!

కాటారం, ఆగస్టు 1, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన కొండి రాజయ్యపై దాడి చేసిన ఘటనలో అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దెబ్బే దెబ్బట సరోజనరాజేష్ లపై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్టు బాధితుడు కొండి రాజయ్య తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మూడు ఎకరాల భూమి విషయంలో దబ్బెట రాజేష్ అనే వ్యక్తి పంచాయతీ నిర్వహించి నా భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయడంతో నేను నిరాకరించడంతో పౌరుష పదజాలంతో దూషిస్తూ దబ్బుట రాజేష్, అతని భార్య అయిన దబ్బేట సరోజన ఇద్దరు కలిసి నాపై అకారణంగా దాడి చేయడమే కాక గాయపరచడం జరిగిందని తెలిపారు. దాడి చేసిన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు దాడి చేసిన దబ్బెట రాజేష్, దబ్బుట సరోజనల పై కాటారం ఎస్ఐ కేసు నమోదు చేశారని బాధితుడు కొండి రాజయ్య తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్రెడ్డి

నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త

నెక్కొండ తండా మాజీ ఉప సర్పంచ్ బానోత్ రవి గారి తండ్రి బానోత్ బిచ్యా అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లవుడియా తిరుమల్, మాదాటి శ్రీనివాస్, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి, గోపి నాయక్, బానోత్ శ్రీకాంత్, బోడ ప్రవీణ్ ,జీవన్, తదితరులున్నారు.


### పబ్లిక్ నోటీస్

నా క్లయింట్ **కాన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్ ఖమ్మం బ్రాంచ్,** ఖమ్మం ప్రతినిధి సూచనల మేరకు దాని బ్రాంచ్ మేనేజర్ ద్వారా నేను ఇందుమూలంగా ఇక్కడ ప్రవహించే పబ్లిక్ నోటీసు ఇస్తున్నాను: అంటే, **తిరుక్కోవల్లూరి పద్మావతి** మహబూబాబాద్ దివంగత **శ్రీనివాస్** ఆర్/ఓ, తనఖా లోను మంజూరు కోసం నా క్లయింట్ బ్యాంకును సంప్రదించి, **జన్నారపు కుమార్ s/o వీరయ్య** ఆర్/ఓ మహబుబాబాద్ నుండి 30082023 0/0 SRO మహబూబాబాద్ నాటి రెగ్ సేల్ డీడ్ నం. 11163/2023 ద్వారా **జన్నారపు కుమార్ s/o వీరయ్య** ఆర్/ఓ నుండి దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. **జన్నారపు కుమార్** వరంగల్ జిల్లా, **రామన్నపేట కృష్ణ** ఆర్/ఓ పరాంకుశం కల్యాణి నుండి 11032019 0/0 SRO మహబూబాబాద్ నాటి సేల్ డీడ్ నం. 2589/2019 ద్వారా వరంగల్ జిల్లాను కొనుగోలు చేశారు. అంతేకాకుండా, **పరాంకుశం కల్యాణి తిరుక్కోవల్లూరి** నుండి షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేశారు. సుధీర్ S/o శ్రీనివాస్ R/o మహబూబాబాద్ రెగ్ సేల్ డీడ్ నంబర్ 42/2018 తేదీ 03012018 0/0 SRO మహబూబాద్ ద్వారా. తిరుక్కోవళ్లూరు పద్మావతి W/o శ్రీనివాస్ R/o మహబూబాద్ నుండి **తిరుక్కోవల్లూరి సుధీర్** షెడ్యూల్ ఆస్తిని 28032011 0/0 SRO మహబూబాబాద్ నాటి గిఫ్ట్ డీడ్ నెం 2589/2011 ద్వారా పొందినట్లు పేర్కొనబడింది. ఇప్పుడు దరఖాస్తుదారు **తిరుక్కోవల్లూరి పద్మావతి** W/o దివంగత శ్రీనివాస్ R/o మహబూబాబాద్. ఇప్పుడు దరఖాస్తుదారు **తిరుక్కోవల్లూరి పద్మావతి** W/o **లేట్ శ్రీనివాస్** R/o మహబూబాబాద్, లింక్ పత్రాలను నా క్లయింట్ బ్యాంక్కి తెలియజేస్తున్నారు. 1. రిజిస్ట్రీ సేల్ డీడ్ నం 42/2018 తేదీ 03012018 0/0 SRO మహబుబాబాద్, 2. రిజిస్ట్రీ గిఫ్ట్ డీడ్ నం 2589/2011 తేదీ 28032011 O/o SRO మహబుబాబాద్ మరియు 14082012 తేదీ 6989/2012 తేదీ 14082012 తేదీ 6989/2012 తేదీలు మహబుబాబాద్ వద్ద తప్పిపోయాయి, మరియు ఆమె PS మహబుబాబాద్ ముందు ఒక నివేదికను దాఖలు చేసింది, దీని కోసం పోలీస్ మహబుబాబాద్ పట్టణం పత్రాలను కనుగొనడానికి ప్రయత్నాలు చేసింది, కానీ ఫలించలేదు, అందుకని పోలీస్ మహబుబాబాద్ పట్టణం 16072025న ఫిర్యాదుదారు **తిరుక్కోవల్లూరి పద్మావతికి** నాట్ ట్రేస్డ్ సర్టిఫికేట్ ఇచ్చింది. అందువల్ల, క్రింద పేర్కొన్న షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి/లు లేదా ఏదైనా బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు, ఇతరులు అభ్యంతరాలు లేదా క్లెయిమ్లు లేదా హక్కు లేదా ఆసక్తి కలిగి ఉంటే, ఈ నోటీసు అందిన వారం రోజులలోపు సంబంధిత పత్రాలు లేదా రుజువులతో క్రింద ఇవ్వబడిన చిరునామాలో సంప్రదించవలసి ఉంటుందని నేను ప్రజలను అభ్యర్థిస్తున్నాను. లేకుంటే, రుణ దరఖాస్తుదారుడు మహబూబాబాద్లోని **తిరుక్కోవల్లూరి పద్మావతికి** అనుకూలంగా తనఖా రుణాన్ని మంజూరు చేయడానికి ఎవరి నుండి లేదా ఏ మూల నుండి ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించబడుతుంది మరియు భావించబడుతుంది మరియు నా క్లయింట్ బ్యాంక్ దరఖాస్తుదారునికి తనఖా రుణాన్ని మంజూరు చేస్తుంది మరియు ఆ తర్వాత నా క్లయింట్ బ్యాంక్ ఎటువంటి క్లెయిమ్కు బాధ్యత వహించదు. ఆస్తి షెడ్యూల్మహబుబాబాద్ మునిసిపల్ ప్రాంతంలో ఉన్న 26111 చదరపు గజాలు 21832 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 725 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యంతో, 61108/1/96/2 (PTIN నం. 1168014717) నెం. 61108/1/96/2 (PTIN నం. 1168014717) నెం. 26111 చదరపు గజాలు 21832 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న RCC పైకప్పు గల ఇంటి భాగం మరియు పార్శిల్. మహబుబాబాద్ పట్టణం జిల్లా దీని సరిహద్దులో ఉంది:

**తూర్పు: రూపిరెడ్డి శ్రవంతి ఇల్లు** | **పశ్చిమం:మున్సిపల్ రోడ్డు**

**ఉత్తరం: బడేటి ఇల్లు. వెంకటయ్య మల్లయ్య** | **దక్షణం: అరుణ ఇల్లు**

**చిన్నల శ్రీనివాస రావు అడ్వొకేట్**
**నోటరీహౌస్ నెంబర్9583/1యస్ వీ పి రోడ్,**
**నియర్, ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ఖమ్మం సెల్ :9652112122**




# గ్రామ గ్రామాన జెండా పండుగలు నిర్వహించాలి

**ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి**

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్)డిమాండ్**

*మహాముత్తారం, ఆగస్టు 1, ప్రభాతవార్త*



గ్రామ గ్రామాన జెండా పండుగలు నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ఆదివాసి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. శుక్రవారం మహాముత్తారం మండల పోలంపల్లి గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జెండా పండుగలు గ్రామ గ్రామాన నిర్వహిస్తూ ఆదివాసుల యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, కలలు పరిరక్షి ంచుకునే విధంగా ప్రతి గ్రామంలోని గ్రామ పెద్దలు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు, యువతీ, యువకులు, కళాకారులు, మేధావులు పాల్గొని ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఐక్యరాజ్యసమితి ఆదివాసి ప్రాంతాల మీద దశాబ్ద కాలం పాటు అధ్యయనం చేసి ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, ఇతర సమాజాలకు భిన్నంగా ఉందని ఏ దేశంలో నైనా పరిపాలకుల విధానాల వల్ల ఆదివాసి మనుగడకే ప్రశ్నార్థకం అవుతుందని, ఏ దేశంలో నైనా పాలకులు ఆదివాసి అభివృద్ధి పట్ల ఆదివాసి మనుగడను ప్రశ్నార్థకం చేసే విధానాలను అనుసరించవద్దని వారి అభివృద్ధికి దోహదపడాలని సూచించినప్పటికీ, ఆదివాసీ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ నిరంతరం ఆదివాసి హక్కుల మీద ఆదివాసి అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా పరిపాలన సాగుతుందని అన్నారు. కావున అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వాల యొక్క ఆదివాసి వ్యతిరేక విధానాలను ప్రతి ఆదివాసి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగ ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించినప్పుడే ఆదివాసి సమాజంలో ఉన్న మేధావులుగా ప్రజలందరినీ చైతన్యం చేసి వారు స్వేచ్ఛగా పాల్గొనడానికి అవకాశం ఉంటుందని, అలాంటి చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించాలని లేనిపక్షంలో ఆదివాసి వ్యతిరేక ప్రభుత్వాలుగా మిగులుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, కావుల విజయ్, తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు మడకం నిర్మ ,గుంటి అంజలి, తోట చందన, గుండాపు తేజ, అశ్విని, గుండం రామ్ చరణ్, ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

*కాటారం, ఆగస్టు 1, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని చింతకాని గ్రామంలో ఇటీవల అప్పుల బాధతో మరణించిన గోల్కొండ పోచయ్య అనే కుటుంబాన్ని కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటికి వచ్చిన కనకం సారయ్య, రేవెల్లి పద్మ, సమ్మయ్య, ఆత్మకూరి ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చింతకాని మాజీ సర్పంచ్ ఫిరోజ్ ఖాన్ (బాబా), మాజీ ఎంపీటీసీ కొసరి భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్, మదన్, వెంకట్, తదితరులు ఉన్నారు.

## హైటెన్షన్ వైరు తగిలి గొర్రె మృతి

*కాళేశ్వరం, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని కన్నేపల్లి (మెట్ పల్లి) లో ఈర్ల రాజయ్యకు చెందిన గొర్రె హై టెన్షన్ వైరు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈర్ల రాజయ్యకు చెందిన గొర్రెలను బీరసాగర్ చిన్న కాళేశ్వరం పంపు హౌస్ వద్ద మేపుతుండగా, చిన్న కాళేశ్వరం అభివృద్ధి పనుల నిమిత్తం మట్టి కుప్పలు ఎత్తుగా పోయడంతో వాటి పైనుండి హై టెన్షన్ మెయిన్ వైరు కిందికి ఉంది. అట్టి విద్యుత్ వైర్ కు ప్రమాదవశాత్తు గొర్రె తగిలి చనిపోయిందని బాధిత రైతు తెలిపారు. చనిపోయిన గొర్రె విలువ సుమారు రూ.15000 వేల వరకు ఉంటుందని రైతు వాపోయారు. తమని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.

## టఫ్ ఆధ్వర్యంలో అభినందన సన్మానం

*మహదేవపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త*

తెలంగాణ తొలి దశ ఉద్యమకారులు ఎండీ ఈర్షాద్ ఖాన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టఫ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందన పూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టఫ్ మండల అధ్యక్షులు నల్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఆయాబోద్దీన్ తో పాటు ఉద్యమకారులు వామన్ రావు, ఆన్నారి ప్రభాకర్, కేదారి ప్రవీణ్, రఫీ అహ్మద్, బషీర్ అహ్మద్ ఖాన్, అక్రమొద్దీన్, కోల అశోక్, ధనుంజయ్, పోత రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహదేవపూర్ ఎంపీడీవో గా రవీంద్రనాథ్ బాధ్యతల స్వీకరణ

*మహదేవపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మహదేవపూర్ ఎంపీడీవో గా ఏ. రవీంద్రనాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులలు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో స్వాగతం పలికినారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ సునీత, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెం పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

*మల్హర్ రావు, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మండలంలోనిఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అజ్మీర భవాని ప్రసాద్ ఈనెల 3!!4 తేదీనాడు జేఎన్ఎస్ హన్మకొండలో జరగబోయే 11వ రాష్ట్రస్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యాడు గత నెల 29వ తారీఖు నాడు జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యాడు ఎంపికైన క్రీడాకారున్ని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పూర్ణచందర్రావు ఫిజికల్ డైరెక్టర్ పక్కల రాజబాబు మరియు ఉపాధ్యాయులు సతీష్ రమేష్ నాగేశ్వరరావు సారయ్య మధుబాబు కిరణ్ తాజుద్దీన్ రాజేందర్ దేవేందర్ రాజేందర్ ప్రదీప్ విజయలక్ష్మి ్మ లలిత శైలజ తదితరులు అభినందించారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

*కాళేశ్వరం, ఆగస్టు 1, ప్రభాతవార్త*



ఇటీవలే కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికైన ఎండి ఈర్షద్, పోతే రామకృష్ణ లను అన్నారం మాజీ ఎంపీటీసీ, డీసిసి ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ ఎన్నికకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి**

**ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**జిల్లా అటవీ అధికారి, మండల ప్రత్యేక అధికారి నవీన్ రెడ్డి**

*మహదేవపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీ అధికారి, మహదేవపూర్ మండల ప్రత్యేక అధికారి నవీన్ రెడ్డి శుక్రవారం మహదేవపూర్ మండలంలో పర్యటించారు. మండలంలోని ఎస్సీ హాస్టల్,, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వసతి గృహాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ బోధన బోధించి, ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మారుమూల ప్రాంతాల నుండి అనేకమంది రోగాల నయం కోసం ఆసుపత్రికి వస్తుంటారని, వారికి వైద్య సేవలు మెరుగైన అందించాలని అన్నారు. వారి వెంట ఆయా శాఖల సిబ్బంది, అటవీశాఖ సిబ్బంది ఉన్నారు.



## హనుమకొండ నగర అభివృద్దే లక్ష్యం

*ప్రభాతవార్తా సుబేదారి:*

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ జులైవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు, మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ !!"ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం. ప్రజలకు మౌలిక సదుపాయాలు, శుభ్రత, మంచినీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు వంటి అంశాల్లో ఎటువంటి లోటుపాటులుండకుండా చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని డివిజన్లలో అభివృద్ధి పూర్తయ్యేలా కార్యచరణ రూపొందించాం" అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.అనంతరం సుబేదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్సైజ్



శాఖ విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్ లో తాత్కాలికంగా తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు నిర్ణయం

*ప్రభాతవార్త సుబేదారి*

: హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని సదుపాయాలు, వసతులను కల్పించి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ని ఇక్కడే తాత్కాలికంగా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను గురించి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ ను స్టేడియంలో వసతి సౌకర్యాలపై వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో, వరంగల్ జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమతో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ మంజూరు చేయాలనీ అడిగిన వెంటనే ఒప్పుకున్నారని తెలిపారు. అలాగే వెంటనే స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ తో త్వరితగతిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారని పేర్కొన్నారు. ఈ ఆగస్టు నుండే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని , అలాగే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినట్లు తెలిపారు.

## జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

### ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు

*ఆగస్టు 01, ప్రభాతవార్త*

హన్మకొండ టౌన్ :హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికనునడుపుతున్నారని,ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో



జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు. . జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ పాల్గొన్నారు.

## పరాక్ లో ఉత్తమ స్థానము పొందిన హన్మకొండ జిల్లా

*ప్రభాత వార్త హన్మకొండ విద్యా విభాగం ఆగష్టు 1 :*

పరక్ సర్వేలో రాష్ట్రంలో మూడు ఉత్తమ జిల్లాలలో హనుమకొండ జిల్లా ఒకటిగా నిలిచింది. రాష్ట్రస్థాయిలో జరిగిన జిల్లా విద్యాశాఖ అధికారుల సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారిణికి ప్రశం ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతికి రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు కే. కేశవరావు మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి యోగితా రానా ఆధ్వర్యంలో సన్మానం చేసారు.పరాక్ సర్వే నిర్వహించిన 3, 6 !! 9 తరగతులలో అన్ని సబ్జెక్టులలో అగ్రస్థానమైన ఉదిత్ స్థాయిని సాధించిన మూడు జిల్లాలు జనగామ, హనుమకొండ, ఖమ్మం మాత్రమే.రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగుకు తగు సూచనలు ఇవ్వడానికి మరియు వివిధ జిల్లాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలను సమీక్షి ంచ డానికి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ కేశవరావు మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి యోగితా రానా, పాఠశాల విద్యా డైరెక్టర్ శ్రీ నవీన్ నికోలస , ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ శ్రీ రమేష్ తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఈ మూడు జిల్లాల విద్యాశాఖ అధికారులను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి యోగితారాణ అభినందించారు.భారత దేశంలోని పాఠశాల విద్యార్థులు సాధించిన అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడం దీని లక్ష ్యం. ఈ సర్వే 3, 6 మరియు 9 తరగతుల నుండి దాదాపు ఐదు మిలియన్ల మంది విద్యార్థులను అంచనా వేస్నది, దేశంలోని విద్యాసంస్థల్లో అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయుటకు పరాక్ రాష్ట్రీయ సర్వేక్షన్ 2024 (నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024) పేరిట జాతీయస్థాయిలోని ఎంపిక చేయబడిన పాఠశాలల్లో డిసెంబర్ 2024 లో 3, 6, 9 తరగతుల విద్యార్థులకు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే అంశాల ఆధారంగా నెప్ 2020 లక్ష్యాలు చేరుటకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది. ఈ సర్వే నిర్వహణ కొరకు దేశంలోని, రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖ, స్టేట్ ప్రాజెక్టు అధికారులు,ఎస్ సి ఈ ఆర్ టి !! ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్, జిల్లా విద్యా శిక్షణ సంస్థలు, ఇతర విద్యాసంస్థల అధికారులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం అయ్యారు. ఉపాధ్యాయుల ప్రశ్నావళి ద్వారా సర్వేలో పాల్గొన్నారు. మూడవ తరగతిలో భాషలకు సంబంధించి ఆంగ్లము, తెలుగు ,ఉర్దూలలో మరియు సబ్జెక్టులకు సంబంధించి గణితము, సాంఘిక శాస్త్రము, సామాన్య శాస్త్రాలకు సంబంధించి సర్వే నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు. హనుమకొండ జిల్లా భాషలు మరియు గణితం అంశాలలో 9వ తరగతి విద్యార్థులు జాతీయ స్థాయి నాణ్యత సాధించడంలో పోటీపడినారు.




## సిగ్గుంటే పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

*ఆగస్టు 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




:సిగ్గు ఉంటే పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి అని శాసనమండలి సభ్యుడు తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ వారి నాయకుడు రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన ప్రజాప్రతినిధుల ఫిరాయింపు చట్టం పై గౌరవం, రాజ్యాంగం పై గౌరవం ఉంటే అనర్హత వేటు వేయాలి అని అన్నారు. 2023 నవంబర్లో తెలంగాణ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టు నిన్న కీలక తీర్పునిచ్చింది.వీరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, పాడి కౌశిక్రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్ వేశారు.వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేసిన రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. .ఈ వ్యవహారంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. బీఆర్ఎస్ నాయకులు వేసిన అనర్హత పిటిషన్లను హైకోర్టు సింగిల్ బెంచ్ విచారణ జరిపింది. స్పీకర్ నాలుగు వారాల్లో విచారణ షెడ్యూల్ ఇచ్చి, నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది అని అన్నారు.హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని డివిజన్ బెంచ్ లో అసెంబ్లీ సెక్రటరీ అప్పీల్ పిటిషన్ వేశారు. అనర్హత విషయంలో 4 వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ ధర్మాసనం కొట్టివేసింది. స్పీకర్ కు టైమ్ బాండ్ లేదని ధర్మాసనం పేర్కొన్నది. దీంతో మళ్లీ ఈ హైకోర్టు డివిజన్ బెంచ్ ధర్మాసనం తీర్పుపై కేటీఆర్, కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్ సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు అని అన్నారు. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు ఇప్పటికే 10 నెలలైంది. తగిన సమయం అంటే ఎంతో ఖచ్చితంగా చెప్పాలని స్పీకర్ ను కోరింది. ఈ కేసులో సుప్రీంకోర్టు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతోపాటుగా, స్పీకర్ కు తరఫు వాదనలు కూడా విన్నది. ఆ తర్వాత సుప్రీంకోర్టు తీర్పును రిజర్వు చేసి, నిన్న అనగా జులై 31న చారిత్రాత్మక వెలువరించింది. ఇకపై ఇలా పార్టీ మారే ఎమ్మెల్యేల విషయం మీద పార్లమెంటే ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది అని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రజలు ఛీకొడుతున్నారు, ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీ చేరిన ఎమ్మెల్యేలల సభ్యత్వం వెంటనే రద్దు అయ్యేలా చట్టాన్ని మార్చాలని కోరారు.

## భద్రకాళి దేవస్థానం నూతన ఈవో గా ఆర్. సునీ

*ఆగస్టు 01, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:భద్రకాళి దేవస్థానం నూతన ఈవోగా ఎండోమెంట్ బోర్డు అసిస్టెంట్ కమిషనర్ ఆర్. సునీత శుక్రవారం నియమితులయ్యారు. ఇప్పటివరకు ఈవోగా పనిచేసిన శేషు భారతి రిటైర్మెంట్ అవ్వడంతో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. సునీత నియమితులయ్యారు.

ములుగు వార్త

# పచ్చని చెట్లు... పర్యావరణానికి మెట్లు..

చెట్లతోనే మానవాళి మనుగడన్న మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవు తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఏకో పార్కులో శుక్రవారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్పిఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టిజిఎస్పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలనే లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లా పర్యటక



ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యటక ప్రాంతంతో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టు కుంటున్నాయని అన్నారు. ఈకో ప్రాంతంలో వాచ్ టవర్, వాక్ ఫాల్స్ ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని, అడవులను రక్షిస్తూనే వచ్చదనాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, అడువులను కాపాడే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకం గా చదువు కున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని వసతు లతో కూడిన అద్భుతమైన పార్కు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు కృషి చేశారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఏ పి డి వెంకటనారాయణ, ఎఫ్ ఆర్ ఓ లు, ఎఫ్ డి ఓ లు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు మండలంలోని దేవగిరి పట్నం మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి...

ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాకర్ వార్త.** భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు కొమరం భీం విగ్రహ ఆవరణలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో, గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొంది. వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ విభజన వల్ల పార్లమెంట్ నియోజకవర్గం మహబూబాబాద్ వెళ్లిపోవడం వల్ల, మహబూబాబాద్ లో బంజారా సామాజిక వర్గానికి చెందిన వారే ఎంపీలు అవుతున్నారని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల పోటీ చేసే అవకాశం కనుచూపు మేరలో కనబడటం లేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం బంజారా సామాజిక వర్గాన్ని ఆకట్టుకునేందుకు కొత్తగూడెం కేంద్రంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని, ఈ దేశంలో అన్ని వర్గాల కంటే ఆదిమ జాతులే వెనకబడిపోయారని ఐక్యరాజ్యం సమితి సైతం స్పష్టం చేసిందని తెలిపారు. ఆదిమ జాతులని విద్యారంగంలో ముందుకు రాణించేందుకు



భద్రాచలం కేంద్రంగా నాయకులు మంజూరు చేస్తే, భవిష్యత్ తరాలు పోలవరం లాంటి పెను విపత్తుల నుండి తమను తాము కాపాడుకునేందుకు న్యాయ కళాశాల ఎంతో కొంత మెట్టుగా నిలబడుతుందని సొంది. వీరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాచలం కేంద్రంగా ఏ కళాశాల ఏర్పాటు చేయకపోతే, భవిష్యత్తులో సంఘాల ఐక్యతతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోండ్వన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం. సాయి, జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ఉయిక శంకర్, ఆదివాసి నవనిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, కుంజ మహేష్, ఆదివాసి లాయర్ చింత సమ్మయ్య, మహిళా నాయకురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,



వెంకటాపురం మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్ మడకం విజయ్ శుక్రవారం మధ్యాహ్నం 1గంట సమయంలో శాంతినగర్ లోని ప్రభుత్వ ఎంపీపీ పాఠశాల వద్ద సీలింగ్ ఫ్యాన్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్ళగా వెంటనే అతడిని చికిత్స నిమిత్తం వెంకటాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్ పరిశీలించి విజయ్ అప్పటికే చనిపోయినాడని నిర్ధారించారని మృతుడి భార్య అయిన మడకం భాగ్యలక్ష్మి పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెంకటాపురం పోలీసులు తెలిపినట్లు సమాచారం.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని చిన్న గుంటూరుపల్లిలో, అన్నంపల్లిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని, ప్రతి ఇంటి నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అవసరమైన మౌలిక సదుపాయాలు (విద్యుత్, నీరు, రోడ్లు) అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, తగిన మార్గ దర్శకాలను పాటిస్తేనే లక్ష్యాన్ని సకాలంలో చేరగలమని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే లబ్ధిదారులు గృహ ప్రవేశం చేయగల పరిస్థితులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ, పంచాయితీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



## అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు

వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు

ముమ్మరంగా వాహన తనిఖీలు



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని వెల్తూర్లపల్లి గ్రామంలో శుక్రవారం ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సోమవారం నుంచి మొదలుకావడంతో వాహన తనిఖీలు చేపట్టారు. మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి మండలంలో ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. రాకపోకలు సాగిస్తున్న వాహనాలను, ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలు, వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లా డుతూ..అపరిచిత వ్యక్తులకు ఎవరూ ఆశ్రయం కల్పించరాదని, అనుమా నాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బందీలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి. ఎలక్ట్రీషన్ సంఘం డిమాండ్.



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త.

వెంకటాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో వాజేడు, వెంకటాపురం మండలాల ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌లు, టెక్నీషియన్‌లు శుక్రవారం సంయుక్త సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అమలులో ఉన్న సంక్షేమ పథకాల మద్దతుతో, వీరికి ఇందిరమ్మ ఇళ్లు సహా ఇతర పథకాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. సీనియర్ ఎలక్ట్రీషియన్ కొండపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యల పై చర్చ జరిగింది. అనంతరం సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చంద్రగిరిసాగర్, శెట్టిపల్లి. రమేష్, శుద్ధపల్లి. గంగాధర్, మద్రి. సునీల్‌లను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ ఎలక్ట్రీషియన్‌లు సున్నం. రమేష్, శెట్టిపల్లి. వెంకటేష్, సాధనపల్లి. మోహన్ రావు, తోట. సతీష్, కొండ. రాంబాబు, పానెం. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో మేడారం రోడ్ల అభివృద్ధి

మహాజాతరకు ముందుగానే నిధులిస్తున్న ప్రభుత్వం,,
మహర్దశ కలిగిన ప్రదాన రోడ్లు
ఇప్పటికె ముమ్మరంగ సాగుతున్న కాల్వాపెల్లి పనులు,,
ప్రారంభం కానున్న జంపన్న వాగురోడ్డు,,
జాతర పనులపై దృష్టిపెట్టిన మంత్రి సీతక్క,,





**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 01** మహజాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చించింది. రోడ్ల అభివృద్ధిపనులు ముందుగానే చేపడుతున్నారు. జాతరపనుల్లో భాగంగా ఇంగ్లీష్ మీడియం నుంచి పడిగాపురం వెల్లెరోడ్డు అభివృద్ధి చేస్తున్నారు. దీనిని సి సి రోడ్డుగా నిర్మిస్తున్నారు. పనులుమాత్రం నడుస్తు న్నాయి. రోడ్డు పనులను ఎప్పటికప్పుడు అధికారులు పరశీ లిస్తున్నారు పంచాయతీరాజ్ శాఖద్వార ఈరోడ్డు పనులు చేస్తున్నారు. రోడ్డులేక గతంలో పూజారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పలితం లేకుండా పోయింది. మంత్రిసీతక్క కృషితొనె వనంరోడ్డు అభివృద్దిలోకి వచ్చింది. జాతర సమయంలో అమ్మవార్లు గద్దెలకు చేరుకునె రోజుముందుగానే దేవుని గుట్టనుంచి వనం (కంకవనం) తెచ్చి పూజారులు, గ్రామపెద్దలు ఊరివాళ్లు లేవకముందె ఊరిలోని గుడి ఆవరణలొ ఉంచుతారు మొక్కు బడుల కోసం భక్తులు అక్కడికి వెల్లకముందు కంకవణంను గద్దెలపై ప్రతిష్టచేసెదరు. రోడ్డును కూడ పూజారుల విన్నపం మేరకు సీతక్క మంజురి చేయించారు. అదేవిధంగా ఊరట్టం నుంచి వెనుక రోడ్డుపనులు కాల్వపెల్లి దాక నడుస్తు న్నాయి. పనులు ముమ్మరంగా చేస్తు న్నారు. కోట్లాది రూపాయలతొ బీ టి రోడ్డును వేయిస్తున్నారు. ఈ రెండు పనులుశాశ్వత నిర్మాణాలు. కరీంనగర్, భూపాలపెల్లి జిల్లాల నుంచి వాహనాలు, ఎడ్లబండ్ల ద్వారావచ్చిన భక్తులు ఊరివెనుక రోడ్డుకు వచ్చి ఆగుదురు. ఊరట్టంలోని తూములవాగు,,జంపన్నవాగు, బోర్లు, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ద్యార స్నానాలు చేస్తారు. భక్తులకు బీటిరోడ్డులేక మట్టెరోడ్డుతొ ఇబ్బందులు పడేది.ఆ విషయాన్ని తెల్సుకున్న మంత్రిసీతక్క కృషి పలితంగానె నిధులు మంజురిచేశారు.వందలాది మంది భక్తులకు ఈమహాజాతరలొ రోడ్డుసౌకర్యం కలుగుతుంది. ఈరోడ్డును నిర్మిస్తె ఇబ్బందులు తప్పు తాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు... శాశ్వతపనుల్లో బాగంగా రోడ్ల నిర్మాణం, మహజాతరకు చేపడుతున్న శాశ్వతపనుల్లో బాగంగా రోడ్లను నిర్మిస్తున్నారు. జారకు వచ్చిన భక్తులకు ఎక్కడైతె రోడ్డులేక ఇబ్బందులు పడుతున్నారో, అ ఏరియాలో సి సి రోడ్లు, మొరం రోడ్లను సంబందిత శాఖద్వార నిర్మిస్తున్నారు. ఆ రోడ్లపనులను అధికారులు దగ్గర ఉండి పనులు చేపిస్తున్నారు. ఎల్లకాలం శాశ్వతంగా ఉండె విదంగా మళ్లీ ,మళ్లీ మరమ్మత్తు పనులు చేయించకుండా ఉంటుందని అధికారులు తెలిపారు, అంతెకాకుండా ఇప్పుడు నిర్మిస్తున్న రోడ్లకు భక్తుల భక్తుల రద్దీబాగా ఉంటుంది. నార్లాపురం చింతల క్రాస్ ద్వార ప్రవేటు వాహనాలలో దిగిన భక్తులు చిన్నవాహనాలలో పడిగాపురం,,ఎలుబాగ నుంచి ఇంగ్లీష్ మీడియం నుంచి నిర్మిస్తున్న రోడ్డు బాగా రద్దీగ ఉంటుంది. మూట,ముల్లెలతో తలపై పెట్టుకుని, కాలినడకన జంపన్నవాగుకు వెల్లుతారు. ఇక్కడ పుణ్య స్నానాలు చేసి గద్దెలకు వెల్లుతారు.

# లక్నవరం నీరు వరి నాట్లకు విడుదల

లక్నవరం తూములను మరమ్మతులు చేశాం.
రామప్ప చెరువు నుండి కెనాల్ ద్వారా లక్నవరం చెరువును పూర్తిగా నింపుతాం.
లక్నవరం చెరువు కింద ఉన్న ప్రతి ఎకరాకు రెండు పంటల సాగునీరు అందిస్తాం.
రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** లక్నవరం తూములను మరమ్మతులు చేశామని ,వానకాలం నాట్ల కోసం, చెరువు కింద ఉన్న కోట కాలువ, నర్సింహుల కాలవ, శ్రీరాం పతిపంట కాలువలకు శుక్రవారం, రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,గత కొంతకాలంగా రైతులకు నాట్లు వేసుకోవడానికి నీటి కొరత ఉందని తెలుసుకొని, ఇటీవల లక్నవరం సరస్సు తూముల మరమ్మతు పనుల అనంతరం నీటిని విడుదల చేశామన్నారు. రామప్ప నుండి లక్నవరం వరకు నీటి కాలువను ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా రైతులకు ఏడాదిలో రెండు పంటలకు మీరు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. మన పూర్వికులు, ముఖ్యంగా కాకతీయులు ఊరిని అభివృద్ధి చేసేందుకు చెరువులను తొవ్వించి సాగునీరు, త్రాగునీరు అందించే వారు. వారి ఆచారాలను అనుసరించి గ్రామీణ అభివృద్ధిని ఊహించుకోగలిగే, ప్రణాళికలతో పనిచేస్తున్నాయని చెరువులలో నీరు ఉంటే ఊరు పచ్చగా మారుతుందని, అదే స్ఫూర్తితో రైతులకు నీటి కొరత లేకుండా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమ కోసం ప్రభుత్వం అన్ని రంగాలలో కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుతం లక్నవరం సరస్సు 28 ఫీట్ల నీటి మట్టం కలిగి ఉందని, మొత్తం 33 ఫీట్లు సామర్థ్యాన్ని సరస్సు కలిగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిస్, ఇరిగ్రేషన్ ఈ. ఈ. నారాయణ, డి.ఈ. శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ. ఐ, ఎన్,టి, యు, సి,జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పేండం శ్రీకాంత్, కణతల నాగేందర్, మండల, గ్రామ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

# నూతన వైద్యశాలను ప్రారంభించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

మెరుగైన వైద్య సేవలు అందచేయాలని వైద్యులకు సూచన

**ప్రభాతవార్త ఏటూరునాగారం ఆగస్టు 1:** ఏటూరునాగారం మండల కేంద్రంలో నూతన శుక్రవారం ""సూర్య"" నూతన వైద్యశాలను,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికుంజా.సూర్య.ప్రారంభించారు. అనంతరం సూర్య మాట్లాడుతూ,, వెనకబడి ఉన్నటువంటి ఆదివాసి గిరిజన ప్రాంతంలో ఇలాంటి ఒక ఆధునికతతో ఆసుపత్రి ఏర్పాటు చేయటం ఆనంద దాయకం అని అన్నారు . ఇక్కడ ఉన్న పేద ప్రజలకు, వెనకబడిన గూడాలకు మెరుగైన సురక్షితమైన వైద్యాన్ని అందిస్తూ, వైద్యులు ఎల్లవేళలాఅందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు ప్రభుత్వం పరంగాకూడా ఎలాంటి అవసరమైన సత్వరమే స్పందిస్తుంది అని,మేము కూడా ఎప్పుడూ మీకు,మా ప్రజలకు అందుబాటులోనే ఉంటామని, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అందజేస్తామనీ అన్నారు ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల. వెంకన్న, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు అఫ్సర్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్వ. అక్షిత్, యూత్ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల.నవీన్,యూత్ టౌన్ ప్రెసిడెంట్ బండారి. లక్కీ,మాజీ వార్డు సభ్యులు హనుమంతు, కిరణ్, సంపత్, తరుణ్, గణేష్, సాయి, ఉమ్మనేని. రమేష్, రిజ్వాన్, ఎల్లేష్, రాకేష్, కళ్యాణ్, రమేష్, సాంభ, అఖిల్ మరియు తదితర నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

# నూతన వధూవరులను ఆశీర్వదించి మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 1:*



ఏటూనాగారం మండల కేంద్రంలోని శీలివి ఫంక్షన్ హాల్లో మల్యాల గ్రామానికి చెందిన తాటి నవీన్ గౌడ్ హరిప్రియల వివాహ మహోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు.సునీల్ కుమార్, జిల్లాసీనియర్ నాయకులు తుమ్మ. మల్లారెడ్డి, సప్పిడి.రాంనర్సయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, వావిలాల. రాంబాబు, బట్టు.రమేష్,గండేపల్లి. నరసయ్య, కాళ్ళ. రామకృష్ణ, మాదరి.చంద్రమోళి, పెంచికల.లక్ష్మీ మ్మనారాయణ, షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదరి.రాంబాబు, కొండాయిచిన్ని, మెరుగు. వెంకటేశ్వర్లు, పాలకుర్తి. శ్రీనివాస్,కొండాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు పాయం.రాకేష్, మాదరి చిరంజీవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు

మైనారిటీ గురుకుల బాలికల కళాశాల పరిశీలన





**ప్రభాతవార్త, వెంకటాపూర్ (రామప్ప):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల కళాశాలను తహసీల్దార్ గిరిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల పరిసరాలతో పాటు టీచర్స్, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. అదేవిదంగా విద్యార్థులకి అందించే భోజనాన్ని సైతం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ గిరిబాబు మాట్లాడారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అదేవిధంగా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలని, ముఖ్యంగా వర్షాకాలంలో విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా కళాశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు టీచర్స్ నిరంతరం కృషి చేయాలని, కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ విజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ వందన తదితరులు ఉన్నారు.

# తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి

**- జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ**

**ఇన్‌చార్జి అధికారి చౌడేశ్వరి**

*జనగామ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

శుక్రవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి అవగాహన కల్పించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఇన్‌చార్జి అధికారి చౌడేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎసీవోలు, డీఆర్డీఏ, లైన్‌డిపార్ట్‌మెంట్ల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నట్లు తెలియజేశారు. అలాగే, ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రతి పీహెచ్సీ పరిధిలో తల్లులకు తల్లి పాల ప్రాధాన్యత. ఉపయో గాలపై అవగాహన కల్పించనున్నామన్నారు.

**- తల్లిపాలపై అవగాహన....:**

జిల్లాలోని మూడు ప్రాజెక్టుల పరిధిలలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నామన్నారు. తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని, పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలో తప్పని సరిగా తల్లిపాలు పట్టాలన్నారు. అలాగే, బిడ్డకు



మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆహారంఅని, దీనిని ప్రతి తల్లి పాటించాలని మహిళా శిశు సంక్షేమశాఖ వారంరోజులపాటు చాటి చెప్పనున్నట్లు వివరించారు. తల్లిపాలతో తల్లికి, బిడ్డకు లాభాలున్నాయన్నారు. వ్యాధుల నివారణకు దోహదపడతాయని, ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాలను బిడ్డ ఎంత వయస్సు వచ్చే వరకు ఇవ్వాలి? రోజుకు ఎన్నిసార్లు పట్టాలి?. ఎలా పట్టాలి? ముర్రుపాలు ఎప్పుడు పట్టాలనే అంశాలపై అందరికీ అవగాహన ఉండదని, బిడ్డ పుట్టిన గంటలోపు నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పా మరే పదార్థాలూ ఇవ్వకూడదన్నారు. తల్లిపాలు తేలికగా జీర్ణమవుతాయని, శ్వాసకోశ, అలర్జీ. ఆస్తమా, చర్మవ్యాధుల నుంచి పిల్లలను రక్షిస్తాయన్నారు. బిడ్డ మానసిక, శారీరక వికాసానికి అవసరమైన పోషకాలు అందిస్తాయన్నారు. రోజులో బిడ్డకు 8నుంచి 10సార్లు లేదా ప్రతిరెండు నుంచి మూడు గంటలకు ఒకసారి తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు మాసాల తర్వాత నుంచి బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలన్నారు. రెండేళ్ల వరకు క్రమం తప్పకుండా ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుందన్నారు. బిడ్డకు పాలిచ్చే సమయంలో కెఫిన్ అధికంగా ఉండే పదార్థాలు, శీతల పానియాలు తీసుకోరాదని, ఇవి శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతాయన్నారు.

**- తల్లిపాలతో కలిగే లాభాలు..:**

తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తాయని, నాణ్యమైన ప్రొటీన్లు, ఒమెగా 3, ఒమెగా 6, ఒమెగా 9 బిడ్డ మెదడుకు వికాసానికి తోడ్పడుతాయన్నారు. ఈపాలలో బిడ్డకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులోని లాక్టోజుతో కాల్షియం నిల్వలు పెరుగుతాయని, బిడ్డను రక్తహీనత నుంచి కాపాడుతాయన్నారు. తొలినెలలో శిశువులకు వివిధ రకాల అంటువ్యాధుల బారినుంచి కాపాడుతాయి. బిడ్డలకు డయేరియా, నిమోనియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడు కోవచ్చు. క్యాన్సర్, చెవికి సంబంధించిన వ్యాధులు, గుండెవ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. అలర్జీ, ఆస్తమా, డయాబెటీస్ వంటి వ్యాధులు రావని, బాల్యంలో, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ. వారోత్సవాలలో భాగంగా, తల్లి పాల ప్రాధాన్యతపై జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

**- తల్లిపాల వారోత్సవాల రోజు వారి షెడ్యూల్..:**

ఆగస్టు 1వ తేదీన ప్రతి అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ కాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు, తల్లి పాల ప్రాధాన్యతను వివరిస్తారు. 2న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు. 4న అన్నప్రాసన ఉంటుంది. అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్పై అవగాహన కల్పిస్తారు. 5న ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు. 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. 7న స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సేర్ప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్పై విస్తృత అవగాహన కల్పిస్తారు.

జనగామ జిల్లాలోని 12మండలాలు, 03 ప్రాజెక్టులు, 695 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 25,138మంది పిల్లలున్నారని, జిల్లాలోని మూడు ప్రాజెక్టుల పరిధిలో తల్లి తప్పనిసరిగా తల్లి పాల వారోత్సవాలు నిర్వహించాలని, ఇందులో, తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన, విస్తృతంగా మహిళా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందులో ప్రతి అంగన్వాడీ టీచర్ తప్పని సరిగా పాల్గొనాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఇన్‌ఛార్జ్ చౌడేశ్వరి సూచించారు.

# ఆటో డ్రైవర్లు హక్కుల సాధన కోసం శ్రమించాలి

*దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త*

ఆటో డ్రైవర్లు హక్కుల సాధన కోసం శ్రమించాలని తాడు రాష్ట్ర అడ్వయిజర్ బోర్డు మెంబర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం తాడు ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.12వేలు ఇస్తామని ఒక్కరికి కూడా అమలు చేయలేదన్నారు. ప్రతి కార్మికునికి లేబర్ కార్డు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా అందించారు. వెయ్యి కోట్ల ఆటో డ్రైవర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వలన ఆటో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. అనంతరం దుగ్గొండి ఎస్‌ఐ రావుల రణదీర్‌మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చాలన్నారు. అనంతరం స్థానిక ఎస్‌ఐని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాడు మండల గౌరవ



సలహాదారుడు మోడెం విద్యాసాగర్, తాడు సీనియర్ నాయకులు నర్సింహా, తాడు మండల అధ్యక్షుడు బూర రామకృష్ణగౌడ్, కార్యదర్శి దండు రాజు, మండల అడ్డాల అధ్యక్షుడు పొగాకు దేవేందర్, తెప్ప శంకర్, గణేష్, రాజేందర్, రహీమ్, ప్రశాంత్, మహేందర్, అశోక్, రాజు, నాగరాజు, రామ్‌రాజు, సాంబయ్య, నవీన్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో....:** కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. అనంతరం ర్యాలిని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రావుల రణదీర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ సర్పంచ్‌లు ఎర్రల బాబు, హింగోలి రాజేశ్వర్‌రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, ఏఎంసి డైరెక్టర్ దంజ్యానాయక్, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల నర్సింహారెడ్డి, అమ్మరోహిత్, కూరతోట సురేష్, లునావత్ జయరామ్‌నాయక్, కొత్తకొండ రవివరమ్మ, శివాజీ, కోరె రాజేష్, అజ్మీర తిరుపతి, రేవూరి వెంకట్‌రెడ్డి, రంపీస శివాజీ, సుంత్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త*

పట్టణంలో ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు, గౌరవ అధ్యక్షులు పెండెం రామానంద్ కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆటో ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సామాన్య ప్రజలకు నిత్య సేవలు అందించే శ్రామికులని అన్నారు. వారి కష్టాలను అర్థం చేసుకొని ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అందించే విధంగా చొరవ తీసుకుంటామని, తాను వ్యక్తిగతంగా ఆటో డ్రైవర్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమము లో కాకతీయ అధ్యక్షులు ఇస్రం కుమార్, తౌన్ ఇన్చార్జి కొమ్ము వినయ్ కుమార్, ఆకుతోట ఇంద్రసేనారెడ్డి, పాకాల రోడ్ ఆటో యూనియన్ అధ్యక్షులు దేశి విజయ్, ఉపాధ్యక్షులు ఈదుల శ్రీను, కార్యదర్శి మండల రమేష్, కోశాధికారి వెళ్ళండి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పోగుల రాజు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మాజీ కౌన్సిలర్ యెలకంటి విజయ్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, ప్రధానకార్యదర్శి బైరి మురళి, కార్యదర్శులు మోటం రవి, గిరగాని రమేష్, నాంపెల్లి వెంకటేశ్వర్లు , కార్యవర్గ సభ్యులు బూస నర్సింహ రాములు, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,, 8వ వార్డు డివిజన్ అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్, నియోజక వర్గ ప్రచార కార్యదర్శి మైధం రాకేష్, రామగోనిసుధాకర్, గండుగిరి, నర్సంపేట సోషల్ మీడియా ఇంచార్జి వరంగంటి విక్రమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ

*నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త*

పట్టణంలోని తొమ్మిదవ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట బిక్షపతి మృతిచెందగా వారి మృత దేహానికి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్‌లు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్, చంద్రమోళి, వాసం సాంబయ్య, శివరాత్రి స్వామి, నాల్గవ వార్డు అద్యక్షులు సంపంగి సాలయ్య, యూత్ నాయకులు దొమ్మాటి సంతోష్, వలస సత్యం, తొమ్మిదో వార్డు స్థానిక పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# బయో మిథనైజేషన్, బయోగ్యాస్ యూనిట్ ల ఏర్పాటుకు బల్దియా ఒప్పందం

## వర్చువల్ గా సమావేశం

## నిర్వహించిన ఎన్ఐయుఏ డైరెక్టర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ నగరం లో బయో మిథనైజేషన్ బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కు ఎన్ఐయుఏ తో బల్దియా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందానికి సంబంధించి శుక్రవారం వర్చువల్ గా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఏ)డైరెక్టర్ డా. డెబోలినా కుందూ డిల్లీ నుండి నిర్వహించిన దృశ్య మద్య సమీక్షలో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎన్ఐయుఏ డైరెక్టర్ మాట్లాడుతూ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణలో భాగం గా జీ డబ్ల్యు ఏం సి, కేంద్ర ప్రభుత్వ విభాగానికి చెందిన ఎన్ఐయుఏ తో బయో మిథనైజేషన్



బయో గ్యాస్ యూనిట్ ల ఏర్పాటు కొరకు మెమోరండం ఆఫ్ అగ్రిమెంట్ (ఎం ఓ యు) అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం కమిషనర్ నగర స్థితి గతులను వివరిస్తూ నగరవ్యాప్తంగా ప్రతిరోజు సుమారు 404 టన్నుల చెత్త ఉత్పత్తి కావడం అవుతుందని, అట్టి చెత్తను ప్రాసెసింగ్ చేయడానికి ఈ యూనిట్లు ఎంతో ఉపయుక్తమని ఇందుకు సంబంధించి ఎన్ఐయుఏ వారికి నగర శానిటేషన్, చెత్త నిర్వహణ కు సంబంధించి సమగ్ర సమాచారం అందజేస్తామని, వారే ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండరింగ్ ప్రక్రియ నిర్వహించి డిపిఆర్ ను సిద్ధం చేసి ఒక ఏజెన్సీ ను నగరం లో సూచించిన విధానాలను అమలు చేయడానికి కేటాయిస్తారని, ఏజెన్సీ నిర్ణయం జరిగేవరకు ఎన్ఐయుఏ బల్దియా కు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ డి ఈ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.




# కాజీపేట ఉర్సు దర్గా ఉత్సవాలకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయండి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



ఈనెల 20వ తేదీ నుండి మూడు రోజులపాటు నిర్వహించే కాజీపేట ఉర్సు ఉత్స వాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్, బల్దియా అధికారులు, దర్గా పీఠాధిపతి తనయునితో కలిసి దర్గా, పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 20, 21, 22 మూడు రోజులపాటు జరిగే ప్రసిద్ధ గాంచిన ఖాజీపేట అఫ్జల్ బియాభాని దర్గాకు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తారని, వారి సౌకర్యార్థం ఏర్పాట్లతోపాటు పారిశుద్ధ్య పనులు, టాయిలెట్ల మరమ్మత్తులు, మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి తనయుడు సయ్యద్ భక్తియార్ సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, మాధవి లత, డి ఈ సంతోష్ బాబు,. తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ గడ్డ నుండే బీసీల రిజర్వేషన్ల ఉద్యమం

## - జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త :

బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటే కాకతీయ గడ్డ నుండే తెలంగాణ తరహాలో బీజేపీపై ఉద్యమం చేయాల్సి వస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో బీసీ మేధావులు ఏర్పాటు చేసిన సదస్సు లో బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిధిగా విచ్చేసి పాల్గొనుటకు ముందుగా దూరవిద్య కేంద్రం ప్రాంగణంలోని ఫూలే దంపతులకు పూల మాల వేసి, అనంతరం సభలో మాట్లాడుచూ ఎప్పుడో 1931లో చేసిన కులగణనతో విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో ఓబీసీలకు నష్టం జరిగిందని, ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన మాదిరిగా కులగణన చేసిందని, 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండానే ఎన్నికలకు వెళ్ళితే పుట్టగతులు ఉండయని ఏఐసీసీ కార్యాలయం ముట్టడించడం మూలాన దిగివచ్చి శాసనసభలో తీర్మానం చేసి పంపితే బీజేపీ మూడునెలలుగా ఆమోదించకుండా ముడ్డికింద పెట్టుకొని రాష్ట్రంలో ధర్నా చేస్తామని తొండి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మండల్ కమిషన్ నుండి నేటి రిజర్వేషన్ల అమలు వరకు బీసీలకు వ్యతిరేకంగా పని చేస్తుందని, ముస్లింల పేరుతో బడుగులకు మోసం చేసే ప్రయత్నం చేస్తుందని, దేశంలో పార్లమెంట్ అత్యున్నత సభ అయినప్పుడు సవరణ చేసుకునే అధికారం మీకు ఉంది కదా? ఈ డబ్ల్యూఎస్ లో లేని ముస్లిం లొల్లి కేవలం బీసీల రిజర్వేషన్లకు ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. ఇదేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్ సైతం రాజ్ భవన్ లో ఆమోదానికి నోచుకోక పోవడానికి బీజేపీ అసంబద్ధ వైఖరే కారణమని, కనీసం ఫ్లోర్ లీడర్ పదవి కూడా ఇవ్వకుండా బీసీలపై ధర్నా పేరుతో కపట ప్రేమ నాటకం 60శాతం ప్రజలు



గమనిస్తున్నారని, 2028 ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెడుతారని హెచ్చరించారు. ఇక బీఆర్ఎస్ వైఖరి నవ్విపోదురు కాక నాకేంటి సిగ్గు అన్నట్లు 8వతేది కరీంనగర్ బీసీల శంఖారావం పేరుతో దగా చేయడానికి ముందుకు వస్తుందని, అయితే దశాబ్దం కాలంపాటు అధికారంలో ఉండి స్థానిక సంస్థల్లో 34శాతం ఉన్న రిజర్వేషన్లు 18 శాతంకు తగ్గించిన ఘనత కేసీఆర్ ది కాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసిన బీసీల కులగణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం మరోమారు నయవంచనకు గురి చేయడానికి బయలుదేరిందని బీసీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమావేశ అధ్యక్షులు బీసీ యూనిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చెలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో నిక్షిప్తంగా ఉన్న ప్రాతినిధ్య ,ప్రజాస్వామ్యంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం విస్తృత చర్చలు చేయాల్సి న తరుణం ఆసన్నమైందని అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించే విధంగా బిసి భావజాల వ్యాప్తికి కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఈ సమావేశ కోఆర్డినేటర్ ,ఫూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ బీసీలను ఓట్లకోసం కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములుగా చేసేందుకు మూడు పార్టీలు కృషిచేయాలని హితవుపలికారు. తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య కూరపాటి వెంకట నారాయణ మాటలాడుచూ బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు ఎవరిని వదిలిపెట్టేది లేదని, దాని కోసం బీసీ ఐక్య ఉద్యమాలు అవసరం అన్నారు. ఈ నేపథ్యంలో, సంఘాలు ఈ ప్రతినిధి నివేదనను తీర్మానాలతో కలిపి" భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి వినమ్రంగా సమర్పించేందుకు సభ తీర్మానం చేసింది. నివేదనలో 2025 సంవత్సరానికి సంబంధించి తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీలు) కోసం విద్య, ఉపాధి మరియు రాజకీయ ప్రాతినిధ్యం రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. 2025లో తెలంగాణ శాసనసభ ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి గారు ఆమోదం మంజూరు చేయాలని, మరియు రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం విద్యా మరియు ఉపాధిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, 2. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంతో ప్రాతినిధ్య ప్రజాస్వామ్య సూత్రాలను రక్షించేందుకు తమిళనాడు నమూనాలోనూ రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని. తీర్మాణం చేయడం జరిగింది ఈ అత్యంత కీలకమైన అంశాలను గౌరవనీయులు పట్టించుకుని, భారత రాజ్యాంగంలో నిక్షిప్తంగా ఉన్న ప్రాతినిధ్య ప్రజాస్వామ్య విలువలను రక్షించేందుకు అవసరమైన శాసన, పరిపాలనా చర్యలు తక్షణమే ప్రారంభించాలని సభ వినయపూర్వకంగా కోరింది. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ ఆచర్యల సంఘం ప్రధాన కార్యదర్శి ఆచార్య వడ్డె రవీందర్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవి కృష్ణ, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి ,జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పాస్ నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, బాబు యాదవ్ ,బీసీ జాక్ నాయకులు డాక్టర్ తిరుణహరి శేషు, ఆచార్య విజయ బాబు, ఆచార్య కట్ల రాజేందర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ రాధికా రాణి, డాక్టర్ సుజాత, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ నాగయ్య, డాక్టర్ బ్రహ్మయ్య, అరగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా నూతన ఏపీఎంల కార్యవర్గం ఎన్నిక

## సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాజీర్

వరంగల్ బ్యూరో ఆగస్ట్ 01 ప్రభాత వార్త

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులుగా వరంగల్ డిఆర్డిఏ లో జైనింగ్ ఆర్డర్ పొందిన నూతన ఏపీఎం లందరూ శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏ. రాజీర్ ప్రధాన కార్యదర్శిగా ఏ సుధాకర్ కోశాధికారిగా రంగు కిరణ్ కుమార్ ఉపాధ్యక్షునిగా సారయ్య సహాయ కార్యదర్శిగా రాజకుమార్ ముఖ్య సలహాదారులుగా ముఖ్యర ఈశ్వర్ లను ఉద్యోగులు నియమించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజీర్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బాధ్యత విధంగా పనిచేస్తానని తెలిపారు. అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగుల అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులందరూ డిఆర్డిఓ కౌసల్య దేవి అడిషనల్ డి ఆర్ డి ఓ మేడం లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణాచారి రమేష్ రాజు రమాదేవి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు చెల్లింపు తేదీని పెంచాలని విసికి వినతి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త :

పరిశోధక విద్యార్థుల రెన్యువల్ ఫీజు చెల్లింపు తేదీని పొడగించాలని కోరుతూ విసి కే. ప్రతాపరెడ్డికి రీసెర్చ్ స్కాలర్స్ నేతలు వినతిపత్రం అందజేశారు. రెన్యువల్ ఫీజును తగ్గించాలని ఇప్పటికే చాలాసార్లు విన్నవించిన దానిపై ఇంకా ఎలాంటి స్పష్టత తీసుకోకపోవడంతో పరిశోధక విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని, ఫీజును తగ్గిస్తామని హామీ ఇస్తున్నప్పటికీ దానిని మాత్రం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఈసీ సమావేశం నిర్వహించి వెంటనే ఫీజు తగ్గింపుపై నిర్ణయం తీసుకోవాలని, రెన్యువల్ ఫీజు చెల్లింపు గడువును పెంచాలని వినతిపత్రంలో కోరారు. వీసిని కలిసిన వారిలో రీసెర్చ్‌స్కాలర్స్ నేతలు డి. తిరుపతి, రేగుల నరేష్, పోతర్ల మహేష్‌లు పాల్గొన్నారు.

# పబ్లిక్‌స్కూల్‌లో ప్రవేశానికి ఎస్టీవిద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

*జనగామ టౌన్, ఆగస్టు1 ప్రభాతవార్త :*

2025-26 సంవత్సరానికిగాను హనుమకొండ జిల్లా గిరిజనాభివృద్ధి కార్యాలయము ద్వారా ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలను ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు లక్కీడిప్ ద్వారా ఎంపిక చేయనున్నందున అర్హత కలిగిన బాలబాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఏటూరునాగారంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. హైదరాబాదులోని బేగంపేట, రామంతపూర్‌లలో ఉన్న పబ్లిక్‌స్కూల్‌లో ఒకటో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల కొరకు సంబంధిత ధ్రువీకరణ పత్రములతో జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం, హన్మకొండ, జనగామ అంబేద్కర్ భవనం ఎదురుగా అశోక కాలనీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని దరఖాస్తులు లభిస్తాయన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 8వ తారీకు సాయంత్రం ఐదు గంటలలోపు సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకునే బాలబాలికలు తేదీ 01 జూన్, 2018 నుండి తేదీ 31 మే, 2019 సంవత్సరంల మధ్య జన్మించి ఉండాలన్నారు. పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్ నుండి కానీ, తాసిల్దార్ కార్యాలయం నుండి కానీ, మీ.సేవ నుండి పొందినవి జతపరచాలన్నారు. అదేవిధంగా కులధృవీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రంలు గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించి జత చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతం వారు ఒకలక్ష యాభైవేలు ఆదాయం కలిగి ఉండాలని, అలాగే పట్టణప్రాంతం వారు రెండు లక్షలు మించకుండా ఆదాయం కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, జతపరుస్తూ ప్రస్తుత పాస్ ఫోటో దరఖాస్తుపై అంటించాలన్నారు. ఆసక్తి కలిగిన వారు లక్కీడీప్‌లో పాల్గొనేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు వారి సొంత ఖర్చులతో హాజరుకావాలని తెలియజేశారు.

## ఆలీంపూర్ రెడ్డిసంఘం అధ్యక్షులుగా దేవి ఎల్లారెడ్డి

*బచ్చన్నపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామ రెడ్డిసంఘం సమావేశం శుక్రవారం గ్రామంలోని రెడ్డిసంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు అంతా కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులుగా దేవి ఎల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా పోరెడ్డి అనంతరెడ్డి, దండ్యాల మల్లారెడ్డి, కార్యదర్శిగా పెద్దపాటి కరుణార్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా పిట్ట మహెందర్ రెడ్డి, సలహాదారులుగా గంట తిరుమల్ రెడ్డి, నరెడ్ల బాల్ రెడ్డి, గూడ రవిందర్ రెడ్డి, తొగిట బాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఉడెం సంతోష్ రెడ్డి, ఆలేటి సిద్దా రెడ్డి, వంగపల్లి రంగారెడ్డి, కర్తాల సుధాకర్ రెడ్డి, గంట తిరుపతి రెడ్డి, చల్ల రాజి రెడ్డి, ఉమెంతల హైమావతిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి వర్గీయులంతా ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. తనపై ఉన్న నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పగించినందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదే నమ్మకంతో సంఘ బలోపేతానికి పాటుపడతానన్నారు. రెడ్డి సంఘం సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తా అన్నారు. సంఘం సభ్యులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంఘం సభ్యులతో కలిసి ముందుకెళ్తా అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటించాలి: డీఎంహెచ్‌ఓ

*నర్మెట, ఆగస్టు1 ప్రభాతవార్త :*



పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులు దూరంగా ఉంటాయని జిల్లా వైద్యాధికారి కే.మల్లికార్జున్ రావు అన్నారు. స్థానిక పిహెచ్‌సీతోపాటు ఆగపేటలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన రికార్డులను పరిసరాలను పరిశీలించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఆగాపేటలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు పరిశీలించి వైద్య సిబ్బందికి, పంచాయతీ సిబ్బందికి శిబిరానికి వచ్చిన రోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటిని పరిసరాలను పరిశీలించి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చర్యలను ఏఎన్ఎంలకు ఆశాలకు ఆయన సూచించారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఆయనవెంట వైద్యాధికారి డాక్టర్ సుకన్య, సూపర్వైజర్ పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్, ప్రవీణ్ ఫార్మసిస్ట్ అనిల్ కుమార్, స్టాఫ్ నర్సులు, సునీత, శ్రీలత, ఆశాజ్యోతి, ఏఎన్ఎంలు సరిత, విజయశాంతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్‌స్కూల్‌లో ప్రవేశానికి ఎస్సీవిద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

*జనగామ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

2025-26విద్యాసంవత్సరానికి గాను జనగామ జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాల బాలబాలికల నుండి హైదరాబాదులోని రామంతపూర్‌లో ఉన్న పబ్లిక్‌స్కూల్‌లో ఒకటో తరగతిలో 01 ప్రవేశం కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాలఅభివృద్ధి అధికారి డాక్టర్ బి.విక్రమ్‌కుమార్ తెలిపారు. దరఖాస్తులు పొందుటకు కలెక్టర్ కార్యాలయంలోని ఎఫ్25లో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈనెల 1వ తారీకు నుండి పొందవచ్చునని, పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 8వ తారీకు సాయంత్రం నాలుగున్నర గంటలవరకు కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకునే బాలబాలికలు తేదీ 01జూన్, 2018 నుండి తేదీ 31మే, 2019 సంవత్సరంల మధ్యజన్మించి ఉండాలన్నారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్ నుండి కానీ తాసిల్దార్ కార్యాలయంనుండి కానీ మీ-సేవ నుండి పొందినవి జతపరచాలన్నారు. అదేవిధంగా కులధృవీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రంలు మీసేవ నుండి పొందినవి మాత్రమే జతపరచాలన్నారు. గ్రామీణప్రాంతం వారు ఒకలక్ష యాభైవేలు ఆదాయం కలిగి ఉండాలని, అలాగే పట్టణ ప్రాంతం వారు రెండులక్షలు మించకుండా ఆదాయం కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, జతపరుస్తూ ప్రస్తుత పాస్‌ఫోటో దరఖాస్తుపై అంటించాలన్నారు. తల్లిదండ్రుల మొబైల్ నెంబర్లు కూడా దరఖాస్తుపై వ్రాయాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి తెలియజేశారు.

-

## మాజీ ఎంపీపీని పరామర్శించిన కొమ్మూరి

*నర్మెట, ఆగస్టు1 ప్రభాతవార్త :*

మాజీ ఎంపీపీ ఉమ్మడి శోభారాణి భర్త మహేందర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈసందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి వెల్దండలోని మృతుడి గృహానికి శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, సలహాదారు వంగ భూపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పండ్ల బాలనర్సు, పెదమాతిరి నరసింహులు, వేముల వేణుగోపాల్, మాజీ సర్పంచి పెద్దమాతి యాదగిరి, మండల మహిళా మాజీ అధ్యక్షురాలు మార్కచంద్రకళ, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



*జనగామ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

సదరం సర్టిఫికెట్ల కోసం వచ్చే దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న సదరం విభాగాన్ని సంబంధిత వైద్యాధికారులతో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. హాస్పిటల్‌ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పేషెంట్లకు ఇబ్బందులు కలగరాదని, వైద్య అధికారులు పర్యవేక్షిస్తూ పేషెంట్లకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన సదరం విభాగాన్ని పరిశీలించారు. సదరం యుడిఐడి పొందేందుకు వచ్చే దివ్యాంగులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, అందుకు తగిన పనులు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. దివ్యాంగులు సులభతరంగా పరీక్షలు నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల పర్యవేక్షకులు రాజలింగం, గోపాల్‌రావు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసుల విస్తృత తనిఖీలు

*జనగామ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని చౌరస్తాలో సీఐ పీ.దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఓవర్ లోడుతో 18మంది ప్రయాణికులతో వెళుతున్న మినీ ట్రక్కును నిలిపి డ్రైవర్ మద్యంమత్తులో ఉండడంతో వాహనాన్ని సీజ్‌చేసి అందులో ప్రయాణిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చౌరస్తాలో పలు ద్విచక్ర వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సిఐ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలని వాహనం వెంట ఉంచుకోవాలని తెలిపారు. తనిఖీలలో ఎస్ఐలు రాజేష్ కుమార్, చెన్నకేశవులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకాంబరంకు ఇండియాబుక్ ఆఫ్ రికార్డ్స్‌ప్రధానం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రఘునాథపల్లికి చెందిన పసునూరి రాజా ఏకాంబరం అనే విద్యార్థి ప్రస్తుతం సెయింట్ మేరీస్ స్కూల్లో 2 తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. హర్యానా రాష్ట్రానికి చెందిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐబిఆర్ అచీవర్ పేరుతో గతనెలలో నిర్వహించిన ఆన్లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొన్న రాజా ఏకాంబరం అనే విద్యార్థి సంస్థప్రతినిధులు అడిగిన ప్రశ్నల్లో 28రాష్ట్రాల రాజధానుల పేర్లు, ఆరు జాతీయ చిహ్నాలు, 26 ఇంగ్లీష్ ఆల్ఫాబెట్‌కు సంబం ధించిన పదాలు, 19రకాల పండ్ల పేర్లు, మానవ శరీరంలోని 14రకాల అవయవాల పేర్లు, మహాత్మాగాంధీ బయోగ్రఫీ అదేవిధంగా 23జనరల్ నాలెడ్జ్ సంబంధించిన ప్రశ్నలకు కేవలం నాలుగు నిమిషాల్లోనే ఇతను సమాధానం చెప్పడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నాడు. అందుకు సంబదించిన ప్రశంస పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష చేతులమీదుగా రాజా ఏకాంబరం అందుకున్నారు. అతి పిన్నవయసులో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న ఏకాంబరంను అతని కుటుంబసభ్యులను సెయింట్ మేరీస్ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.

# ఒకే ఆధార్ నెంబర్‌తో ఇద్దరికి కార్డులు

**-ఇబ్బంది పడుతున్న బాధితులు**

**-దేశ చరిత్రలో మరోవింత**

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల కోసం గుర్తింపు కార్డుగా ఉపయోగించుకునే విధంగా ఆధార్‌కార్డును ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపయోగించుకునే విధంగా ఈ ఆధార్‌కార్డు ఆదారపడుతుంది. ఇదిలా ఉండగా దేశ చరిత్రలోనే ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఆధార్ కార్డు నెంబర్ ఒకే మాదిరిగా ఉండటం చేత ఆ బాధితులు ప్రతి చోట ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొన్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన మనుబోతుల సుమన్ కుమారుడు దనుష్‌కు మీ సేవా ద్వారా ఆధార్‌కార్డు నమోదు చేసుకోగా దానికి సంబంధించిన 399671283843గా నమోదు కాగా ఆ నెంబర్, ఆ పేరుతోనే ఆధార్‌కార్డు




లభించడం జరిగింది. మరోపక్క ఇదే గ్రామానికి చెందిన కత్తెరపల్లి బాబు కుమారుడు శివ కోసం మీ సేవలో ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా ఈ బాలునికి సైతం 399671283843 కార్డు ప్రభుత్వం ద్వారా లభించడంతో ఈ ఇరువురికి చిరునామాలు, పేర్లు వేరైనప్పటికి ఒకే రకమైన ఆధార్ కార్డు నెంబర్లు రావడంతో ఏ దరఖాస్తు చేసుకున్న ఒకరికి ఓటిపి వస్తే మరొకరికి రాకపోవడం మరొకరి ఓటిపి వస్తే వీరికి రాకపోవడం లాంటి సమస్యలు ఉత్పన్నం కావడంతో బాధితుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దేశ చరిత్రలోనే ఒకే ఆధార్ నెంబర్‌తో ఇద్దరు వ్యక్తులకు కార్డులు ఇష్యూ కావడం ఇబ్బంది కరంగా మారింది. దీంతో




ప్రభుత్వ పథకాలు రావాలన్నా వివిధ శాఖలలోని అవసరాల నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలన్న ఈ ఇరువురి బాధితులకు విశమసంకటంగా మారింది. దీనిపై సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్న ఆధార్‌కార్డు నెంబర్ మారడం లేదని బాధితుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరతో పరిష్కరించి కాలయాపన కాకుండా త్వరితగతిన ఎవ్వరికి వారుగా ఒకే నెంబర్‌తో కాకుండా వేర్వేరు నెంబర్లతో ఆధార్‌కార్డులు ఇప్పించి తమ బాదలను నిర్మూళించాలని బాధితుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్‌తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల నర్సంపేట టీం లీడర్ నెల్లూట్ల సుమన్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, డీపీఆర్ఓ సూచనలో భాగంగా శుక్రవారం మేడేపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత పరిసరాల పరిశుభ్రత పై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈగలు దోమలు పెరగకుండా ఇంటిముందు సైడ్ కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్న దోమ కాటు వల్ల చెట్టంత మనిషి చనిపోవడం జరుగుతుంది. కాబట్టి ప్రజలు డయేరియా ఫైలేరియా చికెన్ గున్య డెంగ్యూ జ్వరాలు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిందిగా, చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలో వేయాలన్నారు. ఈ వర్షాకాలంలో నిల్వ ఉన్న నీటిలో ఈగలు దోమలు గుడ్లు పెట్టి మనల్ని సాయంకాలం ఇండ్లలో కుట్టడం మూలంగా ప్రజలంతా కూడా విష జ్వరాల బారిన పడి దావకానల చుట్టూ తీరడం జరుగుతుంది కాబట్టి అందరూ జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తాళ్ల సునీల్ నెల్లుట్ల సుమన్ ,యోచన, పడిదం రాజేందర్, గాదేపాక బాబు, బరిగెల రవీందర్, గ్రామస్తులు ప్రశాంత్ భాస్కర్ నవీన్ శంకర్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త

గ్రామాల్లో వంద శాతం ఇంటి నల్లా పన్నులు వసూలు అయ్యేలా చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుంతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలను త్వరగా పూర్తయ్యేలా చేయాలన్నారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా డ్రైనేజీ కాల్వలు శుభ్రం చేయాలన్నారు. ప్రతి ఇంటికి ట్రాక్టర్‌తో వెళ్లి తడిచెత్త పొడిచెత్త తీసుకొని డంపింగ్ యర్డులో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు వేణుకుమార్, సంతోష్‌కుమార్, వైనాల రాజు, రఘుపతి, శ్రీకాంత్, శశిధర్, అనిల్, స్పందన, కావ్య, స్రవంతి, ఎస్‌కె యాస్మిన్, వాణి, సతీష్‌కుమార్, మంజుల, ఆనంద్‌కుమార్, వైనాల యాదగిరి, దిలీప్‌కుమార్, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులను అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం ప్రగతిశీల యువజన సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఆకుల వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు. వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఏజెన్సీ



ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు, గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ దశల వారీ ఆందోళనా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) వరంగల్ జిల్లా కార్యదర్శి కానుగుల రంజిత్, మాచర్ల విజయ్, బొమ్మెడ బిక్షపతి, షేక్ అభి, మేకల రాజు, మద్దెల చిరంజీవి, బొంతల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## హాజరు శాతం పెంచడానికి ప్రధానోపాధ్యాయుడి ఔధర్యం

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త




పాఠశాల విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి ప్రధానోపాధ్యాయుడు స్వతహాగా ప్రోత్సాహకం అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. వివరాల్లో కెళ్తే నర్సంపేట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఐ.రామకృష్ణ 100 శాతం హాజరును పెంచడమే లక్ష్యంగా నెలలో వంద శాతం హాజరు కలిగిన విద్యార్థులకు వంద రూపాయలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం జూలై నెలలో పూర్తి హాజరు శాతం కలిగిన 16 మంది విద్యార్థులకు రూ. 1600 అందించారు. ఇలానే విద్యార్థులు పూర్తి హాజరు శాతం ఉండటం ద్వారా సంపూర్ణంగా విద్యను అభ్యసించవచ్చని తద్వారా విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని అన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన బాలాజీ ఫ్లవర్ కమిటీ

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



బాలాజీ ఫ్లవర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చంతో సన్మానించారు.

-ఎన్నికైన నూతన కమిటీ...

బాలాజీ ఫ్లవర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పర్ష శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ పంతులునాయక్, కార్యదర్శిగా కోలా వెంకటే శ్వర్లు, కోశాధికారి గా భయ్యా కర్ణకర్, కమిటీ సభ్యులుగా పర్ష వెంకన్న, పుల్లయ్య,శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మైనార్టీ నాయకులను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



జమ మసీద్ నూతనకమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన మీర్జా మసూద్ అలీ బేగ్, కోశాధికారి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాబుద్దిన్ అయూబ్ ఖాన్‌లను శుక్రవారం నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజి సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష.కార్యదర్శులు కత్తి కిరణ్ గౌడ్, గజ్జి రాజు, మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి. మురళి, కార్యదర్శి గిరిగాని రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపులుగుల మాధవ రెడ్డి, పాల్గొన్నారు.

# సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించాలి

**సాధించిన లాభాలపై వాటా**

**40శాతం చెల్లించాలి**

*భూపాలపల్లి, ఆగస్ట్ 01, ప్రభాతవార్త*

సింగరేణిలో వాస్తవ లాభాలను ప్రకటించి సాధించిన లాభాలపై గని కార్మికులకు 40 శాతం వాటా చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1 గనిపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ నిర్వహించిన ద్వార సమావేశానికి పిట్ కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షత వహించగా అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్, వెలబోయిన సుజెందర్ బ్రాంచి ఉపాధ్యక్షులు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడినారు. సింగరేణి 20242025 ఆర్థిక సంవత్సరం ముగిసింది ఇప్పటి వరకు వాస్తవ లాభాలను ప్రకటించని యాజమాన్యం వాస్తవ లాభాలు, జాప్యం లేకుండా వెంటనే ప్రకటించి 40!! వాటాను పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 202324 లో 70.12 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 37వేల కోట్ల బిజినెస్ జరిగిందని, రూ.2222 కోట్ల లాభాలు వచ్చాయని, దానిలో 33!! అంటే 711.18 కోట్ల రూపాయలను గత సంవత్సరం చెల్లించడం జరిగిందని తెలిపినారు. ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారని, రూ 40వేల కోట్ల వ్యాపారం జరిగిందని, గత సంవత్సరం పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈ సారి లాభాల వాటా 40శాతం ప్రకటించాలన్నారు. త్వరితగతిన ఈ



నెలలో చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని అప్పాని డిమాండ్ చేసినారు...

**గత మెడికల్ బోర్డులో కార్మికులకు అన్యాయం**

సింగరేణిలో కారుణ్య నియామకాల్లో కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని, బోర్డు కు 57 మంది కార్మికులు హాజరు కాగా కేవలం ముగ్గురు మాత్రమే ఇన్వాలిడేషన్ కావడం విచారణకరం, అంతేకాకుండా బోర్డు లో సుటేబుల్ ఎంప్లాయిమెంట్ లేకపోవడం వాళ్ళ మైనింగ్ సూపర్ వైజర్స్ మరియు టెక్నీషియన్ లకు జనరల్ అసిస్టెంట్ క్యాటగిరి 1 ఇచ్చి మెడికల్ బోర్డు పూర్తిగా అన్యాయం చేసిందన్నారు. గతంలో మెడికల్ ఇన్వాలిడేషన్ పారదర్శకంగా జరగడం లేదని, యాజమాన్యం అనేక విజిలెన్స్ విచారణాల పేరుతో కార్మికులకు ఎం న్యాయం చేసిందో కార్మికులకు సమాధానం చెప్పాలి. ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో అవినీతి లేకుండా బోర్డు నిర్వహణ జరిగింది అని యాజమాన్యం పారదర్శకత పాటిస్తున్నామని, పొంతనలేని సమాధానాలకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు మెడికల్ బోర్డు నిర్వహించడం ద్వారా వచ్చే ఉద్యోగాలు కార్మికులకు అందని ద్రాక్షగా మారాయని ఆరోపించారు. కార్మికులు భయందోళన చెదుతున్న దానికి బాధ్యత గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ రాజకీయ జోక్యం వల్లే సింగరేణి దివాళా**

తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా కనీస వేతన సవరణ కూడా జరగక పోవడం సిగ్గుచేటు, సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు నేటికి అమలుకావడం లేదనీ ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిందనీ. సంస్థ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతోందనీ. ట్రాన్స్కో-జెన్కో సంస్థల నుండి బకాయిలు విపరీతంగా పెరిగాయి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ. 26,000 కోట్లు బకాయిలు ఉండగా, ప్రస్తుత నేటి ప్రభుత్వ హయాంలో ఆ మొత్తం రూ. 39,661.57 కోట్లుకి పెరిగిందనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతగా బకాయిలు పెరిగినా, ప్రస్తుత ప్రభుత్వం కనీసంగా బొగ్గు బకాయిలు కూడా చెల్లించకపోవడం వల్ల సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిపోయింది. కార్మికుల ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థ్యం పరిరక్షణ కోసం కార్మికులు మరియు ప్రజలతో కలిసి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కే టి కే 1 పిట్ కార్యదర్శి శ్రీరాములు , బిఎమ్ఎస్ బ్రాంచి కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్, రాసకట్ల నరసింహారావు, బ్రాంచి కోశాధికారి రఘుపతి రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు తాండ్ర మొగిలి, ఒరమ్ లక్ష్మణ్ , అల్లం శ్రీనివాస్ , భాస్కర్, కేటీకే 8 ఇంక్లైన్ ఫిట్ కార్యదర్శి అడప రాజు, ముఖ్య నాయకులు సాంబన్న హాజరైనారు.

## ఆశ్రమ పాఠశాలలు సమస్యల లోగిళ్ళు

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

**ప్రభుత్వానికి పిల్లల సమస్యలు పట్టవా**

*చిట్యాల, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో బాలికల ఆశ్రమ పాఠశాలలు ... సమస్యలకు నిలయంగా మారాయని, పిల్లల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ వసతి గృహాన్ని, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆశ్రమ పాఠశాలలను సందర్శించాలని కోరిన నేపథ్యంలో తాము వసతి గృహాలను సందర్శించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం లోపా భూయిష్టంగా ఉన్నాయని ఆరోపించారు. మోడల్ పాఠశాలలో విద్యార్థినిలకు రక్షణ కరువైంద ని, చుట్టూ పిచ్చి మొక్కలతో ఆవరణ అంతా దర్శనమిస్తుందని ఆరోపించారు. క్రీడా మైదానం, కాస్మోటిక్ బిల్లు లు నేటి వరకు అందలేద ని కస్తూర్బా గాంధీ విద్యార్థి నిలు తమతో మొరపెట్టుకున్నట్లు చెప్పారు. నీటి కొరత తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్ల సరిపోవడంలేదని, క్రీడా ప్రాంగణం కరువైందని విద్యార్థినిలు ఏ కరువు పెట్టారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి , ఆశ్రమ పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షురాలు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, రవీందర్ రావు, కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు మురహరి తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్,స్థానిక నాయకులు పొండ్రాల వీరస్వామి ,పెరుమాండ్ల రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి హై స్కూల్ లో ఆకస్మికంగా తనిఖీ

*భూపాలపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త*



భూపాలపల్లి కృష్ణ కాలనీలో గల సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా పాఠశాలలోని పరిసరాల శుభ్రతను, మరియు టాయిలెట్ లను పరిశీలించారు. టాయిలెట్ లు శుభ్రం లేని కారణంగా వాటి బాధ్యతలు నిర్వహిస్తున్న వారి పిలిచి మందలించారు. నేను మళ్లీ వచ్చేసరికి టాయిలెట్ గదులు పరిశుభ్రంగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పూర్తిగా తొలగించాలని వారిని ఆదేశించారు. తరువాత విద్యార్థులతో ముచ్చటించారు విద్యార్థుల కు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులు జిల్లాలోనే అత్యధిక మార్కులు వచ్చేలా చదువుకోవాలని సింగరేణి పాఠశాలకు మరియు సింగరేణి సంస్థకు మంచి గుర్తింపు తీసుకువచ్చేలా ర్యాంకులను సాధించాలని, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చేలా మంచి మర్యాద, ప్రవర్తనాలతో ప్రవర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోయిన మొబైల్ ను అందజేసిన ఆర్టీసీ ఉద్యోగులు

*భూపాలపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త*

భూపాలపల్లి బస్ స్టేషన్ లో శుక్రవారం పోయిన మొబైల్ ను ఆర్టీసీకి చెందిన ఉద్యోగులు దొరకబట్టి అందజేయడం జరిగింది. భూపాలపల్లి పట్టణానికి చెందిన వార్త ఫోటోగ్రాఫర్ ఇమ్రాన్ హైమద శుక్రవారం ఉదయం బస్ స్టేషన్ లో తన మొబైల్ ను పోగొట్టుకున్నాడు. వెంటనే భూపాల్ పల్లి ఎస్ఐ రమేష్ కు సమాచారమే ఆన్లైన్ ద్వారా లొకేషన్ గుర్తించి వరంగల్ టు డిపో బస్సులో ఓ దొంగ మొబైల్ ను వదవేసి పారిపోయాడు. డ్రైవర్ సంపత్ కండక్టర్ రాణి లొకేషన్ ద్వారా మొబైల్ ను గుర్తించి పోగొట్టుకున్న ఇమ్రాన్ హైమద్ కు అందజేశారు.

**జయశంకర్ వార్త**

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

## దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త*



బిసి బిల్లు 42!! పైన పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదం తెలపాలనే డిమాండ్ తో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరా పార్క్ వేదికగా తలపెట్టిన 72 గంటల నిరాహార దీక్ష సంబంధిత పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా యుపిఎఫ్ నాయకులు గోపు సదానంద , గొరిగె నర్సింహ , వంగ సదానందం గౌడ్ హాజరై గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి బిల్లు కవిత ద్వారానే సాధ్యపడుతుందని దాని కోసం ఉద్యమిస్తున్న కవిత నిరాహార దీక్ష కు సబ్బండా బిసి కులాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దెల వంశీ , పొక్కురి శ్రీనాథ్, శివప్రసాద్ రెడ్డి, వినయ్, వంశీ, దీక్షి త్ , రామన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 3 న పద్మశాలి వధూవరుల పరిచయవేదిక

*భూపాలపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త*

ఈ నెల 3 న అనగా ఆదివారం రేపు వరంగల్లో రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివాహ పరిచయ వేదికను పద్మశాలి కుల బంధువులు సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ గారు ప్రధాన కార్యదర్శి బిట్ల రాజరవితేజ కోశాధికారి వంగ కుమారస్వామి సహాధ్యక్షులు బూర్ల కృష్ణప్రసాద్ ఉపాధ్యక్షులు కుసుమ సుధాకర్ జిల్లా ఇంచార్జి పిట్ట ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాల్లోనీ కెమిస్ట్రీ డ్రాగిస్ట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ రత్నా హోటల్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ లైన్ పోచమ్మ మైదాన్ వేదికకు హాజరయ్యేవాళ్లు తప్పకుండా వధూవరులు పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో తో పాటు బయోడేటా తో హాజరు కావాలని పేర్కొన్నారు పూర్తి సమాచారం కోసం ముక్క శ్రీనివాస్ సెల్ 9704360703 సంప్రదించాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.

*చిట్యాల, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



మండలంలో ని వివిధ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. చల్లగరిగా గ్రామానికి చెందిన నోముల చిన్న మొగిలి, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గండ్ర వీరాభిమాని పెండ్లి రవీందర్, కంచు చంద్రక్క ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. అలాగే చల్లగరిగా గ్రామానికి చెందిన మామిడి ఐలయ్య ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చారు. బాధితున్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంటా పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు మురహరి తిరుపతి, నాయకులు పొండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, చిలుముల రమణాచారి, దామెర రాజు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు .

# బీసీ రిజర్వేషన్లకై సిపిఎం పోరాటం

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య**




*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు1,(ప్రభాతవార్త):* బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అములులో బిజెపి ప్రభుత్వం బిసిలను మోసగించే విధంగా వ్యవహరిస్తుందని బీసీ రిజర్వేషన్లకై సిపిఎం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పెరుమాళ్ల జగన్నాథం భవన్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించి కేంద్రానికి పంపిన బిసి రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బిజెపి పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదింప జేసేలా చేయాలన్నారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్ల సాధనకై పోరాడుతామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, గునిగంటి రాజన్న, అలువాల వీరయ్య, ఆకుల రాజు, కుంట ఉపేందర్, శ్రీనివాస్, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



మహబూబాబాద్, తొర్రూరు

## బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి

*బయ్యారం,ఆగస్టు1,(ప్రభాతవార్త):*



భారత స్వాతంత్ర్య పోరాట దిగ్గజాలలో ఒకరైన బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడానికి తిలక్ చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు. తిలక్ తెలివితేటలు, ధైర్యం, న్యాయబావం, స్వయంపాలన అనే ఆలోచనలు ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. తిలక్ ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని ఎలా రేకెత్తించారో, స్వరాజ్యం మన జన్మహక్కు దానిని సాధించి తీరుతాననే నినాదాన్ని ఎలా ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

## నేడు బయ్యారానికి భూమి సునీల్ రాక

*బయ్యారం,ఆగస్టు1,(ప్రభాతవార్త):*



మండలంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై, ఇతర వ్యవసాయ సాగు, యాంత్రీకరణ సాగు సలహాలు, సూచనల కొరకు రాష్ట్ర రైతుసంఘం కమిషన్ నాయకులు భూమి సునీల్ నేడు బయ్యారం మండలానికి రానున్నట్లు మండల తహశీల్దారు నాగరాజు తెలిపారు. బయ్యారం రైతువేదికలో రైతులతో సమావేశమై రైతులకు ఉన్న భూ సమస్యలపై సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మండల రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం మరో అండర్ బ్రిడ్జిని నిర్మించాలి

**-రైల్వే డిఆర్ఎంకు ఎమ్మెల్యే మురళినాయక్ వినతి**

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం సిగ్నల్ కాలనీ సమీపంలో మరొక అండర్ బ్రిడ్జిని నిర్మించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కోరారు. శుక్రవారం రైల్వే డిఆర్ఎం గోపీకృష్ణన్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి రైల్వేస్టేషన్ పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ నుండి దూర ప్రాంతాలకు వ్యాపారాల నిమిత్తం ప్రయాణాలు చేసే వారు అధికంగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహబూబాబాద్‌లో రైల్వే వర్క్‌షాప్‌తో పాటు గ్రాండ్ ట్రంక్, ఏపీ, తమిళనాడు, వందేభారత్, ఎల్‌టిటి, గరీబ్‌రథ్ తదితర రైళ్లకు హాల్టింగ్ కల్పించాలన్నారు. రైల్వేస్టేషన్‌లో నాల్గవ నెంబర్ ఫ్లాట్‌ఫారం తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట ఎండి. ఖలీల్, చెలమల్ల నారాయణ, పద్మం ప్రవీణ్, రాజు, ముస్తాఫా తదితరులు ఉన్నారు.

## గార్ల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన డిఆర్ఎం

*గార్ల,ఆగస్టు1,(ప్రభాతవార్త):*




విజయవాడ-ఖాజీపేట వరకు రైల్వే లైన్ విజిట్ చేస్తున్న క్రమంలో గార్ల,డోర్నకల్ డిఆర్పియు కమిటీ సభ్యులు ఖాదర్, లచ్చిరాంనాయక్, గార్ల రైల్వే ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణ గార్లలో కొద్దిసేపు ఆగారు. గార్ల రైల్వేస్టేషన్ వరండా షెడ్ నిర్మాణం చేయాలని, 1,2ప్లాట్‌ఫారంలు పొడగించాలని, రాంపురం గ్రామ ప్రజలకు రైల్వే అండర్‌బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు నిర్మించాలని, శాతవాహన ఎక్స్‌ప్రెస్, ఉదయం విజయవాడ వైపు వెళ్లే ప్యాసింజర్ నిలుపుదల చేయాలని డిఆర్ఎంను కోరుతూ సమస్యల కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌లింగం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రణయ్‌జైన్, మనోజ్ అగర్వాల్, హాతీరాం, రాజశేఖర్, వీరస్వామి, శ్రీను, జాన్‌కాన్, నర్సింహరావు, బబ్లు, నాగరాజు, యాకుబ్‌పాషా పాల్గొన్నారు.

## కామ్రేడ్ జేత్‌రాంకు విప్లవ జోహార్లు

**-సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి**

*బయ్యారం,ఆగస్టు1,(ప్రభాతవార్త):*



మండలంలోని చోక్లతండాకు చెందిన సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి చోక్లతండా శాఖ సభ్యుడు బానోత్ జేత్‌రాం గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ గురువారం రాత్రి హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మృతిచెందాడు. జేత్రామ్ మృతిపట్ల సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి బయ్యారం మండల కమిటీ విచారం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై అరుణపతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జేత్‌రాం తన శక్తిమేరకు పార్టీలో పనిచేస్తూ అనేక పోరాటాల్లో పాల్గొని నిజాయితీగా పనిచేశారన్నారు. వారి మరణం కుటుంబానికే కాకుండా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తీరని లోటన్నారు. ఈ మేరకు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సంతాప సభలో తోకల వెంకన్న, మురళి, రామచంద్రు, బాలాజీ, భక్క్య, భద్రు, సక్రాం, రాముడు, భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన గార్ల క్రీడాకారుడు

*గార్ల,ఆగస్టు1,(ప్రభాతవార్త):*




రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ క్రీడాపోటీలకు గార్ల మండలానికి చెందిన క్రీడాకారుడు ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ ఎంపికైనట్లు జిల్లా క్రీడా కోచ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 24న గద్వాల్ జిల్లాలో జరిగిన అండర్-18విభాగంలో ఇతన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు గార్ల మండల బాస్కెట్‌బాల్ కోచ్ రెడ్డిమల ఉమేష్ శ్రీవేక్ సిద్ధార్ధను రాష్ట్రస్థాయి క్రీడలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మండల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సిఐ చలమల నటేష్, ఎస్సై రియాజ్, పిఎసిఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, మండల ప్రముఖులు ఎంపికైన క్రీడాకారునికి అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాకు, మండలానికి పేరు తీసుకరావాలని వారు ఆకాంక్షించారు.

## బాలల హక్కులను కాపాడడం అందరి బాధ్యత

*బయ్యారం,ఆగస్టు1,(ప్రభాతవార్త)*

బాలల హక్కులను కాపాడడం అందరి బాధ్యత అని తహశీల్దారు నాగరాజు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగకుండా అన్నిశాఖల అధికారులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతిగ్రామంలో డ్రాపౌట్స్‌ను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. అబార్షన్లు జరుగకుండా, అక్రమ దత్తత జరుగకుండా బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో మండల అధికారులు దేవేంద్రచారి, చంద్రమోహన్, డాక్టర్ విజయ్‌కుమార్, బాలల సంరక్షణ అధికారి నరేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, సుభద్ర, పుష్పవతి, చైల్డ్ కోఆర్డినేటర్ వెంకటేష్, రమేష్, సాయి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, బాలికలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## పబ్లిక్ స్కూల్లో అడ్మిషన్‌లకై ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు1,(ప్రభాతవార్త):*

హైద్రాబాద్‌లోని రామాంతపూర్ పబ్లిక్ స్కూల్లో అడ్మిషన్లకై గిరిజన విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా నుండి ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికల సీట్లు ఉన్నాయని వాటి కోసం ఆగస్టు 1 నుండి 8వ తేదీ వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు సంబందిత ధృవపత్రాలతో జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ నెల 11న ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, ఆసక్తిగల వారు 1వ తరగతి ఇంగ్లీష్ మీడియం(డే స్కాలర్)కొరకు ధరకాస్తు చేసుకోవాలన్నారు. 1జూన్ 2018నుండి 31మే2019లోపు జన్మించిన వారు అర్హులన్నారు.

## కూరగాయల సాగులో యాకూబ్ ఆదర్శం

**వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల**

*నరసింహుల పేట.. ఆగస్టు1.. ప్రభాతవార్త*



కూరగాయల సాగులో నర్సింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన మందుల యాకూబ్ ఆదర్శంగా నిలిచారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరి అన్న అన్నారు శుక్రవారం ఉద్యానవన పంట సాగులో ఉత్తమ రైతుగా ఎంపిక కావడంతో మల్యాల కృషి విజ్ఞాన్ కేంద్ర మరియు ఉద్యానవన వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కే నాగరాజు సైంటిస్ట్ బి క్రాంతి సువాసిని పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు

**జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్**

*నరసింహుల పేట... ఆగస్టు1.. ప్రభాతవార్త..*

వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి మండలంలోని వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని సీజన్ వ్యాధి పట్ల అప్రవత్తంగా ఉండాలని సిబ్బంది ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటించి ప్రజల ఆరోగ్య సంక్షేమం తెలుసుకోవడంతోపాటు పరిసరాలు పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పరిశీలన



*నర్సింహులపేట.. ఆగస్టు1.. ప్రభాతవార్త..*

మండలంలోని పెద్ద నాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన నర్సరీని ఎంపీడీవో రాధిక శుక్రవారం పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటుకోవాలని సిబ్బంది ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం తో పాటు రోడ్డుకు ఇరువైపున మొక్కలు నాటి నాటిన మొక్కలను సంరక్షి ంచే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి

**మండల వైద్యాధికారి కవిత**



*నరసింహుల పేట... ఆగస్టు1.. ప్రభాతవార్త*

పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని నర్సింలపేట దంతాలపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు శుక్రవారం నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి అనంతరం 99 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు అనంతరం డాక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున తప్పనిసరిగా పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని డాక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ ప్రొవైడర్ రేవతి సూపర్వైజర్ బీమా నాయక్ సిబ్బంది ఈశ్వరమ్మ లక్షి ్మ నిర్మల సరిత

## వృద్ధుల వితంతువుల వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్

**వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోలేపాక శంకర్**

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 01*



చలో హైదరాబాద్ ఆగస్టు 13 న జరిగే పెన్షన్ దారుల సభను విజయవంతం చేయండని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోలేపాక శంకర్ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కొమ్ము నాగరాజ్ పిలుపునిచ్చారు మండలంలోని చిన్న నాగారం గ్రామంలో వి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు ఇరువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఇచ్చిన హామీల అమలును మరిచి ప్రజలను మోసం చేసిందని వృద్ధులు, వితంతువులు, రెండు వేల పెన్షన్ నుండి 4000 చేయాలని వికలాంగులకు పెన్షన్ నాలుగు వేల నుండి 6000 ఇవ్వాలని మీరు ఇచ్చిన హామీని మరచి అమాయక ప్రజలను మోసం చేశారని రని దుయ్యబట్టారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో భారీ బహిరంగ సభను ఎమ్మార్పీఎస్ నాయకత్వము అందరిని సమీకరణ చేసుకొని జయప్రదం చేయాలని కోరారు అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ని శుక్రవారం ఎన్నికలు ఎన్నుకున్నారు అధ్యక్షులుగా చెడు పాక యాకన్న మాదిగ,ఉపాధ్యక్షులు చెడుపాక నరేష్,జల్లే హరీష్,ప్రధాన కార్యదర్శి చెడుపాక సాయికుమార్,సుమన్, చెడుపాక కుమార్,రంజిత్,దిలీప్, చెడుపక వెంకన్న,తుళ్ల యాకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వాయుసైనిక శిక్షణశిబిరంలో కేయూ ఎయిర్ స్క్వాడ్రాన్ క్యాడెట్ల ప్రతిభ

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

వాయు సైనిక శిక్షణ శిబిరంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఎయిర్ స్క్వాడ్రాన్ కాడెట్లకు గర్వకారణమైన విజయం జూలై 24 నుంచి ఆగస్టు 2 వరకు కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోజరిగిన వాయు సైనిక ఇంటర్ గ్రూప్ కాంపిటిషన్ శిక్షణ శిబిరం (ఎయిర్‌ఫోర్స్ ఇంటర్‌గ్రూప్ క్యాంప్)లో కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని 4 (టి) ఎయిర్ స్క్వాడ్రాన్ కాడెట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఎయిర్ మోడలింగ్", స్కీట్ షూటింగ్" విభాగాల్లో మొదటి బహుమతులు సాధించారు. ఈ శిబిరంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ కి చెందిన మొత్తం 161మంది కాడెట్లు పాల్గొన్నారు. వీరిలో వరంగల్‌కు చెందిన 4 (టి) ఎయిర్ స్క్వాడ్రాన్ కు చెందిన 50మంది కాడెట్లు తమ ప్రతిభతో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించారు. వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి విజేత కాడెట్లను అభినందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్‌కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ -ఎయిర్ కమోడోర్ నరసింగ్ శైలని ముఖ్యఅతిథిగా హాజరై, విజేతలకు ట్రోఫీలు పురస్కారాలను ప్రధానం చేశారు. వరంగల్ గ్రూప్ కమాండర్ సచిన్ నిమ్బలకర్ ఆదేశాల మేరకు, శిబిరాన్ని10 (టి) క్యాంపు కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ ఎస్.ఎస్.రామదురై ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవి సునారే, వింగ్ కమాండర్ ఆశిష్ భాస్కర్ ధనకే, వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్య, గ్రూప్ ట్రైనింగ్ ఆఫీసర్ రియాజ్, వింగ్ కమాండర్ ప్రశాంత సూర్యవంశి, ప్రకాశ్ నంబియార్, ఆర్.ఎన్. మొహంతి, అజిత్ సింగ్ రాథి, గ్రూప్‌కెప్టెన్ పి.ప్రవీణ్ బాబు, ఆర్.జే.అత్రే, కాకతీయ విశ్వవిద్యాలయం తరపున పాల్గొన్న కాడెట్లు తమ ప్రతిభతో విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకువచ్చినందుకు విశేష అభినందనలు అందుకుంటున్నారు.



# తొర్రూరు వార్త

## భక్తి భావన పెంపొందించుకోవాలి

**టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

*తొర్రూరు జూలై 31 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ భక్తి భావనను పెంపొందించుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.పట్టణ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డులోని పాటిమీద ఆలయ పున:నిర్మాణ దాతలు పత్తి చిలకమ్మ సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాలయ ఆలయం పునః ప్రతిష్టాపన మహోత్సవాన్ని ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరులో ఇలాంటి పవిత్రమైన శివాలయం పునః ప్రతిష్టాపన కార్యక్రమం జరగడం ఆనందదాయకమని, భక్తుల కోరికలు నెరవేరే పవిత్ర క్షేత్రంగా ఈ ఆలయం రూపుదిద్దుకోవాలని ఆకాంక్షి ంచారు.భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. అధ్యాత్మికతతో కూడిన ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో ధైర్యం, విశ్వాసం పెరుగుతుందన్నారు. దేవాలయం పునః ప్రతిష్ఠాపనకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు, స్థానిక అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరించేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఏర్పాటు

**రాజ్యాంగ పరిరక్షణ వేదిక**

**జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ**

*నరసింహుల పేట... ఆగస్టు..1 ప్రభాతవార్త..*

ముస్లిం మైనార్టీల సమస్యలు పరిష్కరించేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఎండి మైనుద్దీన్ ఉపాధ్యక్షులుగా ఎండి మున్వర్ కార్యదర్శిగా ఎండి అమీర్ పాషా సహాయ కార్యదర్శిగా ఎండి ఇసాక్ గౌరవ సలహాదారులుగా కాజా అంజాద్ జాఫర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకొని అనంతరం మండల ముస్లిం మైనార్టీ వారి ఆధ్వర్యంలో స్థానిక మసీదు నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు రాస్తారోకో నిర్వహించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ రమేష్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు సాధిక్ అలీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం నూతన పరిరక్షణ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో జిల్లాలో కమిటీని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కార సాధన కోసం ముస్లింలు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఆయన వారికి సూచించారు.

## ఏపిఎంగా రాములు బాధ్యతలు స్వీకరణ

*నర్సింహులపేట... ఆగస్టు1.. ప్రభాతవార్త...*



నరసింహుల పేట మహిళా సమాఖ్య నూతన ఏపీఎంగా బానోతు రాములు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వీరయ్య బదిలీపై పెద్ద గూడూరు వెళ్లడంతో రాములు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల మహిళా సంఘాల బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన అన్నారు.

# దేశంలో ఎవ్వరు ఇవ్వలేంది సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది

*కొత్తగూడ ఆగస్టు 01 ప్రభాత వార్త*

దేశంలో ఏ రాష్ట్రములో ఎవ్వరు పేద ప్రజలను గుర్తించిన దాక లాలు లేవని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం అందిస్తున్నాడని పంచాయితీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దానసరి అనసూర్య సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలో పర్యయటించి పలు కార్యక్రమాలు ప్రారంభించారు. ముందుగా గుంజేడు ముసలమ్మా దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దేవాలయ అభివృద్ధి కి 50 లక్షలు ఇవ్వడం జరిగిందని, ఆరాధ్య దేవత ముసలమ్మా దేవాలయం కు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా, అడవి ని కొట్టకుండా ఐ టీ డీ ఏ ద్వారా అభివృద్ధి చేసాతన్ని అన్నారు. అనతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు మంత్రి సీతక్కమొక్కలు నాటారు. రైతు వేదికలో తహసిల్దార్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డ్ లబ్ధిదారులు కు కొత్త రేషన్ కార్డులు మంత్రి సీతక్క పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత పది సమాచార్లు నుండి రేషకార్డులు, ఇల్లు ఇచిన దాక లాలు లేవని రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రేషకార్డులు ఇవ్వండ జరుగుతుందని, అలాగే ఉండానికి గూడు కూడా వుండాలని 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని, బేష్మెంట్ లెవల్ కట్టుకున్న వారికీ లక్ష రూపాయలు వారి అకౌంట్లో డబ్బులు పడ్డాయాని అన్నారు. మిగతా డబ్బులు విడత వారగా పడతాయని అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్నట్లయితే లక్ష రూపాయలు లోన్ తీసుకొని కూడా ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవచ్చని సూచించారు. ఓటాయి, సాదిరెడ్డిపల్లి ఎంచగూడెం కోనాపురం గ్రామాలకు వెళ్లేందుకు బ్రిడ్జిని కాంట్రాక్టర్ కర్ర జనార్దన్ రెడ్డి నిర్మాణం



ప్రజలకు ఇబ్బంది కలగకుండా అతి తక్కువ టైంలో బ్రిడ్జిని పూర్తి చేయడంతో మంత్రి సీతక్క చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ ను ప్రారంభించారు. ఊటాయి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నిర్మాణకు భూమి పూజ చేశారు. సిసి రోడ్లు పూర్తి కావడంతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గద్దపై జెండాను ఎగరవేశారు. ఆమె వెంట ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, మహబూబాబాద్ జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ సాగర్, తాసిల్దార్ రాజు, ఎంపీడీవో రోజా రాణి, అటవి శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి , మాజీ జెడ్పిటిసి పుష్పలత, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపాయ, మండల నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి, ప్రశాంత్ యాదవ్, రంజిత్, మల్లెల రణధీర్, ఓటాయి గ్రామ పార్టీ అధ్యక్షులు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.




# వియ్యాలవారి వేడుకలో మంత్రి సీతక్క

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*



వియ్యాలవారి నూతన గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క పాల్గొని సందడి చేసారు. గూడూరుకు చెందిన మాజీ ఎంపిటీసి, మాజీ మార్కెట్ డైరెక్టర్ అయిలబోయిన సమ్మక్క, వీరయ్య దంపతులు ఇటీవల నూతనంగా నిర్మించిన తమ భవన పైఅంతుస్థుల భవనాలకు సంబంధించి శుక్రవారం గృహప్రవేశ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు వియ్యంకురాలిగా మంత్రి సీతక్క హాజరై తన కొడుకు, కోడలు సూర్య, కుసుమాంజలిలతో కలిసి సాంప్రదాయ రీతిలో వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా మంత్రి సీతక్క ఈ వేడుకకు వస్తున్నారని తెలుసుకున్న పలువురు పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని ఆమెను కలుసుకునే ప్రయత్నం చేసారు. తమ వినతులను అందజేసి సమస్యల గురించి వివరించారు. మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క సారాలమ్మ జాతర అభివృద్ధికి ప్రభుత్వ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆ జాతర కమిటీ ప్రతినిధులు సీతక్కకు వనితపత్రం అందజేయగా స్థానిక కొమురంభీంనగర్‌కాలనీలో రోడ్లు మంజూరు చేయించాలని ఆ కాలనీవాసులు వినతిపత్రం అందజేసారు. ఓపికగా అందరితో మాట్లాడి వారి మంచి చెడుల గురించి తెలుసుకున్న సీతక్క ఇటు తనను కలవడానికి వచ్చిన వారితో అటు బంధువులతో గంటపాటు ఇక్కడ బిజీబిజీగా గడిపి వెళ్లారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిని పరామర్శించిన మాజీ ఎంపి

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధను మాజీ ఎంపి మాలోతు కవిత పరామర్శించారు. మండలంలోని రాములుతండాకు చెందిన నూనావత్ రాధ భర్త, వ్యవసాయశాఖ ఉన్నతాధికారి వీరునాయక్ గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో భాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశయం తెలుసుకున్న మాజీ ఎంపి కవిత శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి రాధను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వీరునాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తనను చూసి కన్నీరుమున్నీరైన రాధను ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరునాయక్ త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

# పరికలతండాలో వైద్యశిబిరం

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మండలంలోని పరికలతండాలో అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ నేపథ్యంలో చేపడుతున్న ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తండాకు చెందిన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురంచి తండావాసులకు అవగాహన కలిగించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వైద్యాధికారిణి యమున ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో వైద్యుడు నరేష్, ఇతర హెల్త్ అధికారులు గణేష్, సర్దార్‌బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టిడబ్ల్యుజెఎ కరపత్రాల ఆవిష్కరణ

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్(టిడబ్ల్యుజెఎ) జిల్లా రెండవ మహాసభ కరపత్రాలను రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా శుక్రవారం గూడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభ ఆహ్వాన కమిటీ కన్వీనర్ బానోతు లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ ఈనెల 8న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టిడబ్ల్యుజెఎ జిల్లా మహసభను నిర్వహిస్తున్న క్రమంలో మంత్రి సీతక్కను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను సభకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, మాజీ ఎంపిటిసి కత్తి స్వామి, టియుడబ్ల్యుజె(ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షుడు ముక్తవరం సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, సంఘ ప్రతినిధులు మంగీలాల్‌నాయక్, లింగాల కిరణ్, మోహన్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాడి నుండి డబ్బులు రికవరీ

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*



మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన కొమిర వీరభద్రం సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయి పొగొట్టుకున్న డబ్బును తిరిగి రికవరీ చేయించి భాధితుడికి అప్పగించినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. సైబర్ మోసానికి గురైన వీరభద్రం వెంటనే 1930కి కాల్‌చేయడంతో పాటు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయడంతో అతను కోల్పోయిన మొత్తం రూ.21500లను తిరిగి పొందగలిగాడని తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఎన్‌సిఆర్‌పి ఎసికె నం. 33710240050895 కింద గూడూరు పిఎస్‌లో ఫిర్యాదు నమోదైందని తెలిపారు. ఎన్‌ఎస్‌డిఎల్ పేమెంట్స్‌బ్యాంకు కోర్టు ఆదేశాల మేరకు వెంటనే భాధితుడి యూనియన్ బ్యాంక్ అకౌంట్‌లోకి సదరు మొత్తం తిరిగి జమచేసారని ఎస్ఐ తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే గంటలోపు ఈ సమాచారాన్ని 1930 నంబర్‌కు కాల్ చేసి చెప్పాలని, ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఓటిపిలు, బ్యాంకింగ్ వివరాలు ఎవరితో కూడా షేర్ చేసుకోవద్దని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి కోరారు.

# మండలాసమాఖ్య ఎపిఎంగా వీరయ్య

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*



స్థానిక ఐకెపి ఉదయశ్రీ మండల సమాఖ్య ఎపిఎంగా ఎన్ వీరయ్య శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎపిఎంగా విధులు నిర్వహించిన రవీందర్ కొత్తగూడ మండల సమాఖ్యకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నెల్లికుదురు ఎపిఎంగా పని చేస్తున్న వీరయ్య గూడూరుకు బదిలీపై వచ్చారు. గూడూరు ఎపిఎంగా భాధ్యతలు చేపట్టిన వీరయ్యను సమాఖ్య సిసిలు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టుకోనివ్వడం లేదు

*గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త*

తమ పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమను ఇల్లు కట్టుకోకుండా అడ్డుకుంటున్నారని గూడూరు పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన దయ్యాల కొమురమ్మ, బొందయ్య దంపతులు ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. తమను ఇల్లు కట్టుకోకుండా ఎందుకు ఆపుతున్నారని అధికారులను, ఇందిరమ్మ కమిటీ వారిని అడిగితే ఆ ఇల్లు వేరే వారికి మజూరైందని చెపుతూ దాటవేస్తున్నారని, వాస్తవంగా ఇల్లు తమ ఆధార్ ఐడి మీదనే తమకే మంజూరైందని, ఇప్పుడు ఏదో దురుద్దేశ్యంతో తమను ఇల్లు కట్టుకోకుండా అడ్డుకుంటున్నారని, జిల్లా అధికారులు దీనిపై విచారణ జరిపి తమకు మంజూరైన ఇంటిని తమకే కేటాయించాలని విజ్ఞప్తి చేసారు.

## సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేయండి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ పరికరం ఏర్పాటుకు చేపట్టిన పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలకు సమయానుకూలంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్ పరికరం ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు



పనుల్లో ఆలస్యం లేకుండా, సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటుతో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## శిశువు ఆరు నెలల వరకు తల్లిపాలు త్రాగించాలి

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు1,ప్రభాతవార్త:



శిశువు జన్మించిన నాటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం వారు మాట్లాడుతూ కాన్పు అయిన మొదటి కొద్దిరోజులు తల్లిపాలు చిక్కగా ఉంటాయని, పసుపురంగులో ఉంటాయని వీటిని ముర్రుపాలు/కొలస్ట్రామ్ అంటారని ఇందులో ప్రొటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని వీటికి తోడు ఏ,బిలతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని అన్నారు. తల్లిపాలు తేలికగా అరుగుతాయని, ఇవి శుభ్రంగా, ఎటువంటి క్రిములు లేకుండా ఉంటాయన్నారు. తల్లిపాలు శిశువుని శ్వాసకోస వ్యాదులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాదుల నుండి రక్షిస్తాయన్నారు. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడుతాయన్నారు. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక, శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయని, పగలూ, రాత్రి కలిపి బిడ్డకు కనీసం 8నుండి పదిసార్లు పాలివ్వాలన్నారు. వయస్సు 0నుండి 6నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 7నుండి8నెలలు తల్లిపాలతో పాటు మూడుసార్లు ఆహారం, 9నుండి 11నెలల వరకు తల్లిపాలతో పాటు నాలుగు సార్లు ఆహారం ఇవ్వాలన్నారు. తల్లి/బిడ్డకు అనారోగ్యం సంభవించినా బిడ్డకు పాలు ఇవ్వడం మాత్రం మానవద్దన్నారు. అదేవిధంగా తల్లి తగినంత సంతులిత ఆహారం తీసుకోవాలన్నారు. పంచదార నీళ్లు, తేనె, ఆవుపాలు/మేకపాలు, వన, గో మూత్రం బిడ్డకు పట్టవద్దన్నారు. బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టాల్సిన అవసరం లేదని, సీసీ పాలు కూడా ఇవ్వొద్దన్నారు. బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందున బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుందని, దీని వల్ల తల్లి, బిడ్డకు చక్కని అనుబంధం ఏర్పడుతుందని తద్వారా బిడ్డకు వెచ్చదనం లభిస్తుందన్నారు. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండడం ద్వారా తెలుస్తుందని అందువల్ల పాలిచ్చిన ప్రతిసారి తల్లికి మనసులో తృప్తికి ఉండడంతో మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణచర్యలు చేపట్టాలి

### - రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సీజనల్ వ్యాధులపట్ల ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. శుక్రవారం జనగామ మండలం పెంబర్తి జీపి ఆవరణలో ఉన్న సబ్‌సెంటర్ ని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి, సిబ్బంది రిజిస్టర్‌ని మందుల నిలువలని పరిశీలించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కింద ఉన్న లక్ష్యం ఎంత, ఇప్పటివరకు ఎంతమంది స్క్రీనింగ్ చేశారు,



ఎంతమందికి ఎక్స్రే రేలు చేశారని మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్‌ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది ఓపి నమోదు అవుతుంది, ఇప్పటివరకు మలేరియా, డెంగ్యూ, చికున్ గున్య లాంటి కేసులను ఏమైనా గుర్తించారా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనగామ పట్టణంలోని హాకాఫార్మర్ సర్వీస్ సెంటర్, అగ్రోస్ రైతుసేవ కేంద్రం ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ తనిఖీ చేసి స్టాకు వివరాలను ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను షాపుయజమాని ని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉన్న ఎకరాలను బట్టి యూరియా అమ్మాలని, అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియాను అమ్మకూడదన్నారు. అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని, రైతులను ఇబ్బంది పెట్టొద్దని, ఏ రోజు ఎంతమంది రైతులకు అమ్ముతున్నారో స్పష్టంగా వివరాలను నమోదు చేయాలన్నారు. జనగామ పట్టణ సుందరీకరణలో భాగంగా హైదరాబాద్ రోడ్డు వైపు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను, అలాగే రెండో వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో ఇసుక, మొరం తదితర అంశాలలో ఏమైన ఇబ్బంది ఎదురవుతుందా అని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటే ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

### -40మంది బాలకార్మికులకు విముక్తి

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40మంది బాలబాలికలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లావ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శుక్రవారం ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జూలై 1 నుండి 31 వరకు నెలరోజుల పాటు ఆపరేసన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. 40మంది బాలకార్మికులను గుర్తించగా 23మంది బాలురు, ముగ్గురు బాలికలు, ఇతర రాష్ట్రాల నుండి 13మంది బాలురు, ఒక బాలిక ఉన్నారు. వారిలో ఏనిమిది మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించగా మిగిలిన వారిని షెల్టర్ హోమ్‌కు పంపడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా చిన్నపిల్లలను పనిలో పెట్టుకున్న



20మంది వ్యక్తులపై కేసు నమోదు చేయ డం జరిగిందన్నా రు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే వెంటనే డయల్ 100కి సమాచారం ఇవ్వాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను జిల్లా ఎస్పి అభినందించారు.

## మొక్కలు నాటి వాటి పరిరక్షణకు పాటుపడాలి

### మానవ మనగడకు చెట్లు ఎంతో ముఖ్యం

### కాటారం డీఎస్పి సూర్యనారాయ

### కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో వన మహోత్సవం

### విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన పోలీస్ అధికారులు



కాళేశ్వరం, ఆగస్టు 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం 2025ఖి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాళేశ్వరం పోలీస్ వారి ఆధ్వర్యంలో కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై గన్ రెడ్డి తమాషా రెడ్డిలు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఆనంతరం కాటారం డిఎస్పి సూర్యనారాయణ మహాదేవపూర్ సీఐ రామచంద్రరావులు మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. పర్యావరణ పరిరక్షణకు, మానవ మనుగడకు జీవనదారం చెట్లేనని అన్నారు. గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం తృప్తినిచ్చిందని అన్నారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి భావితరాలకు దిక్సూచి కావాలని అన్నారు. సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని, ఎన్నో ఆశలు పెట్టుకుని మిమ్మల్ని చదివిస్తున్న అమ్మానాన్నల కలల్ని సాకారం చేసే విధంగా గొప్ప చదువులు చదవాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థానం అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో. కాళేశ్వరం.ఎస్సై 2 భగవత్, ట్రైని ఎస్సై రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ మురళి, భాస్కర్, రమేష్. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మహాలక్ష్మి 500 సబ్సిడీ

# గ్యాస్ సిలిండర్ పథకంతో పేదలకు తగ్గిన ఆర్థిక భారం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అమలవుతున్న మహాలక్ష్మి ౹ గ్యాస్ సిలిండర్‌ను రూ.500కి అందించే పథకం అనేక నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు కలిగిస్తోంది. ఈ పథకంలో భాగంగా జిల్లాలో మొత్తం 2,36,243 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయబడి, మొత్తం రూ. 655.19 లక్షల సబ్సిడీ మంజూరైంది. ఇది జిల్లాలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ఆదా జరిగింది. ప్రత్యేకంగా రేగొండ మండలంలో అత్యధికంగా 12292 కుటుంబాలకు ఇప్పటి వరకు 41,459 సిలిండర్లు పంపిణీ చేయడం ద్వారా రూ. 121.36 లక్షల సబ్సిడీ అందించడం ద్వారా ఈ మండలం ఆదర్శంగా నిలుస్తోంది. ఇదే విధంగా భూపాలపల్లి మండలంలో 6487 మంది లబ్ధిదారులకు 23,696 సిలెండర్లు ఇవ్వడం ద్వారా 65.19 లక్షలు, మహా ముత్తారం మండలంలో 3988 మంది లబ్ధిదారులకు 12193 సిలెండర్లు అందించడం ద్వారా 18.57.లక్షలు, మల్హార్ రావు మండలంలో 5340 మంది లబ్ధిదారులకు 20628 సిలెండర్లు ఇవ్వడం ద్వారా 58.70 లక్షలు, ఘనపూర్ మండలంలో 5798 మంది లబ్ధి దారులకు 20822 మంది సిలెండర్లు ఇవ్వడం ద్వారా 64.26 లక్షలు, టేకుమట్ల మండలంలో 4286 మంది లబ్ధిదారులకు 13574 మంది లబ్ధిదారులకు 40.69 లక్షలు, మొగుళ్లపల్లి మండలంలో 5981 మంది లబ్ధిదారులకు19112 మంది లబ్ధిదారులకు 59.08 లక్షలు, కాటారం మండలాల్లో 6550 మంది లబ్ధిదారులకు 21619 సిలెండర్లు సరఫరా చేయడం ద్వారా 52.59 లక్షలు, మహాదేవపూర్ మండలంలో 5063 మంది లబ్ధిదారులకు18008 సిలెండర్లు సరఫరా చేయడం ద్వారా 47.48 లక్షలు, పలిమెల మండలంలో 898 మంది లబ్ధిదారులకు 1650 సిలెండర్లు 2.28 లక్షలు, చిట్యాల. మండలంలో 6111 మంది కుటుంబాలకు 19557 సిలెండర్లు ఇవ్వడం ద్వారా 57.12 లక్షలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 5290 కుటుంబాలకు 23925 సిలెండర్లు ఇవ్వడం ద్వారా 67.87.లక్షలు మొత్తం 655.19 లక్షలు 500 లకే సబ్సిడీపై గ్యాస్ సౌకర్యం అందించబడింది. పేద మహిళలు వంటలో కట్టెల పొయ్యి సమస్యల నుంచి విముక్తి పొందుతున్నారు. వంటకు గ్యాస్ సదుపాయం వల్ల ఆరోగ్య పరిరక్షణతో పాటు సమయాన్ని కూడా ఆదా చేసుకోగలుగుతున్నారు. ఈ పథకంతో ఊరూరా పేద మహిళల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది ఇప్పటికే రెండు మూడు సార్లు గ్యాస్ సబ్సిడీ ఉపయోగించుకున్నా ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ గ్యాస్ పథకం మహాలక్ష్మి ౹ ఎంతో ఉపశమనం కలిగిస్తోందని లబ్ధిదారులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో ఈ పథకం విజయవంతంగా అమలవుతోంది. ప్రతి మండలంలో లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం నిబద్ధతతో పని చేస్తోంది. ప్రజా పాలన పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషికి గొప్ప పథకంగా ఈ పథకం ఆదర్శంగా నిలిచింది.

# మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి నీచ రాజకీయాలు మానుకోవాలి

భూపాలపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నీచ రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధిని అడ్డుకోవడమే మీ ధ్యేయంగా మారిందని, నీవు చేసిన కబ్జాలు ప్రజలు అందరికి తెలుసు అని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వికృతి చేష్టలు చేసి ఏదో చేయాలని చుస్తే ఊరుకోమని హెచ్చరించారు. మీ పథకం ప్రకారం వికృత చేష్టలు చేస్తూ ఎమ్మెల్యేకి చెడ్డ పేరు తెచ్చే విధంగా చేస్తే ప్రజలు క్షమించారనీ అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఏది పడితే అది ప్రచారం చేస్తామంటే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులు అధికారులను కోరడం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం బడికి వెళ్లి అభివృద్ధి చేస్తుంటే అసత్య ఆరోపణలా, సెగ్గంపల్లిలో అభివృద్ధి పేరున ఇల్లు



కూలగొట్టింది నీవే కదా, అప్పుడు ఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారో ఇప్పుడు అది చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. చట్టం తన పని తను చేస్తుందినీవు చేసినట్టు చేస్తారు అనుకోవడం నీ భ్రమ అని, కారకూరి ఓదెలు వారి వెనుక వుంది మాజీ ఎమ్మెల్యే అనుచరులే అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల కోసమే ఆరోపణలు చేస్తున్నారనీ, అభివృద్ధిని కోసం పని చేస్తున్న మా నాయకుడు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్న పదే పదే చెప్తున్నాడు , అవినీతికి ఆస్కారం లేదు అని మీరు ఉన్నపుడు అవినీతి చేయలేదనే దమ్ము ఉందా ప్రశ్నించారు. దొంగ దొంగే అన్నట్టు ఉంది నీ మాటలు చూస్తే రాబోయే రోజుల్లో మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ముందు ఉన్నాయి . సత్తన్న ఎమ్మెల్యే అయ్యాక క్యాంప్ ఆఫీస్ తలుపులు 24 గంటలు తెరిచి ఉన్నాయని ఏ ఒక్క రోజు అయిన పేదలు నీ దగ్గరికి వచ్చిన సందర్భం ఉందా అన్నారు. నివు పట్టించుకోలేదని నిన్ను ఇంట్లో కూర్చోబెట్టారు ఇప్పుడేమో అసత్య ప్రచారాలు చేస్తూ తిరుగుతున్నావు. ప్రజా సమస్యల మీద, అభివృద్దే లక్ష్యంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పని చేస్తున్నారనీ, అసత్య ప్రచారాలకు రావద్దని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త :



ఉద్యోగ విరమణ చేసిన మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం" జూలై 31వ తేదీన ఉద్యోగ విరమణ చేసిన సహాయ రిజిస్ట్రార్ గంపా సరళ దేవి పాటు, ల్యాబ్ అటెండెంట్ టి. శోభారాణి, బుక్‌కీపర్ కమల, కమతాన్‌లు ఎల్లమ్మ, సుజాత, డైనింగ్ హాల్ హెల్పర్ జే. సరోనలను విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగినుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం శుక్రవారం విశ్వవిద్యాలయ అతిథి గృహంలో జరిగింది. బోధనేతర ఉద్యోగ సంఘ మహిళా కార్యదర్శి బి. కృష్ణవేణి నేతృత్వంలో, ఉద్యోగ విరమణ చేసిన మహిళా ఉద్యోగులను శాలువా, బొకే, జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ లు ఆర్. శ్రీలతాదేవి, కే. శ్రీలత, సూపరింటెండెంట్ లు పి. నర్మద హేమారాణి, స్వరూపరాణి, పద్మావతి తోపాటు మహిళా ఉద్యోగినిలు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ ఆఫీసర్‌గా డాక్టర్ హబీబుద్దీన్ బాధ్యతలు స్వీకరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ నూతన ఫైనాన్సు ఆఫీసర్ గా డాక్టర్ మహమ్మద్ హబీబుద్దిన్, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నుంచి బాధ్యతలు స్వీకరించారు, తోట రాజయ్య ఉద్యోగ విరమణ చెందటంతో ఈ ఖాళి ఏర్పడింది, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ హబీబుద్దిన్ ను అభినందించారు.




## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, ఆగస్టు 1 ప్రభాతవార్త:



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ కుమారుడు బండి కిరణ్ ఇటీవల మృతి చెందాడు. వృత్తిడి దశదినకర్మ శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, అల్లకొండ కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్ లు హాజరై మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట మొగుళ్లపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సాంబయ్య, పిడిసిల్ల మాజీ సర్పంచ్ కల్లేపల్లి ప్రభాకర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులకు వేరే వస్తువులను లింకు పెడితే చర్యలు తప్పవు. ..

ఏ డి ఏ ఎం రమేష్.

చిట్యాల, ఆగస్టు 1 ప్రభాతవార్త;



మండలంలో ఫర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ యజమాను ఎరువులకు ఇతర ఎరువులు, పురుగు మందులు కొనాలని రైతులకు లింకు పెడితే ఎరువుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఏడిఏ ఎన్ రమేష్ హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని గోపాలపురం, నైన్ పాక గ్రామాలలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను, ఓరుగల్లు డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, తనిఖీలు చేపట్టారు. ఎరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువులను అధిక ధరలకు అందితే శాఖ పదమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాకు వివరాలను నోటీస్ బోర్డ్ పై ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈ ఓ లు సుమంత్ , రమణ కుమార్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ

చిట్యాల, ఆగస్టు 1 ప్రభాత వార్త :

మండలంలోని తిరుమలాపూర్, చల్ల గరిగా గ్రామాలకు చెందిన మృతుల కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి శుక్రవారం పరామర్శించారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కంచు చంద్రమ్మ, పెండ్లి రవి, చల్లగరిగా గ్రామానికి చెందిన నోముల చిన్న మొగిలి లు వివిధ కారణాలతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట జిల్లా ,మండల నాయకులు చింతల రమేష్, కన్నెబోయిన అశోక్, నోముల నాగరాజు, చంద్రమోళి, కోడెల రాజమల్లు, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, కానుగుల కొమురయ్య, చే రాల సదానందం, పెళ్లి ఆదిరెడ్డి, నల్ల నవీన్, చీరాల సదానందం, రాజు, సదయ్య, వెంకన్న, ఆవుల శ్రీను, రాజిరెడ్డి, బిక్షపతి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

